


మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

ఆదివారం 01 డిసెంబర్ 2024 పేజీలు 8




# మహబూబ్‌నగర్ అభివృద్ధి నా బాధ్యత

- ▶▶ జిల్లాకు ఇక దత్తత అవసరం లేదు
- ▶▶ ఎన్ని నిధులైన పారించి అభివృద్ధి చేస్తా
- ▶▶ జిల్లాను విస్మరిస్తే చరిత్ర క్షమించదు
- ▶▶ ఏడాదికి 20 వేల కోట్ల అభివృద్ధి
- ▶▶ రైతు పండుగ సభలో సిఎం రేవంత్ రెడ్డి





**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధి నా బాధ్యత, జిల్లాకు ఇక దత్తత అవసరం లేదు. ఎవరి దయా దాక్షన్యాలు వద్దు, నేనే సిఎంగా ఉన్నా కాబట్టి ఎన్ని నిధులైన పారించి జిల్లా అభివృద్ధి కృషి చేస్తా అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రైతు పండుగ శనివారం సాయంత్రం అమిస్తాపూర్ గ్రామంలో జరిగింది. లక్షలాది మంది హాజరైన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ఉండికూడా జిల్లాను అభివృద్ధి చేయకుండా విస్మరిస్తే చరిత్ర తనను క్షమించదు అని స్పష్టం చేశారు. ఏడాదికి 20 వేల కోట్ల చొప్పున నిధులు కెటాయించి అన్ని రంగాల్లో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాను అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులు, ఉన్నత అధికారుల సహకారంతో ఏడాదికి 20 వేల కోట్ల చొప్పున ఐదేండ్లకు వచ్చే నిధులతో మహబూబ్‌నగర్ జిల్లా రూపురేఖలు మారుస్తాను అన్నారు. పోలింగ్ బూత్ లలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అండగా నిలబడి ఇవాల్టికి సరిగ్గా ఏడాది పూర్తయింది. రైతు బిడ్డగా కొండారెడ్డి నుంచి బయలుదేరి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఇక్కడికి వచ్చా. నాకు ముఖ్యమంత్రి పదవి ఆశామాషీగా వచ్చింది కాదు.. ఇది ఒక బాధ్యత...బీఆరెస్, బీజేపీ నాయకులు ఎలాంటి విమర్శలు చేస్తున్నారో మీరు గమనించండి అంటు సియం కోరారు. పదేళ్లలో వాళ్ళు ఏం చేశారో నాకంటే మీకే ఎక్కువ తెలుసు అని అన్నారు. పదేళ్ల పాలనలో రైతు రుణమాఫీ జరిగిందా?.. రైతుకు గిట్టుబాటు ధర లభించిందా?.. వరి వేస్తే ఉరే అని చెప్పిన ఆనాటి పెద్దమనిషి కేసీఆర్..కానీ ఈనాడు వరి ధాన్యానికి బోనస్ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయి.. రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ అవుతుంటే, బీఆరెస్ గుండెల్లో పిడుగులు పడుతున్నట్లుందని సియం అన్నారు. కాళేశ్వరం లేకపోయినా, చుక్క నీరు రాకపోయినా కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టుల ద్వారా నీళ్లిచ్చి 66లక్షల ఎకరాల్లో 1 కోటి 50లక్షల వరి ధాన్యం తెలంగాణ రైతులు పండించారు. వరికి బోనస్ అందించి గర్వంగా పాలమూరు గడ్డపై రైతు పండుగ చేసుకుంటున్నాం. ఆనాడు ఔటర్ రింగ్ రోడ్ ను రూ.7500 కోట్లకు తెగనమ్మి ఐదేళ్లలో వాళ్లు రుణమాఫీకి ఖర్చు చేసింది11వేల కోట్లే అని గుర్తు చేశారు. ఈ 11 వేల కోట్లలో రూ. 8596 కోట్లు మిత్తికే పోయినయ్.. రైతులకు మీరు చెల్లించింది కేవలం రూ.2500 కోట్లే. మాజీ మంత్రి హరీష్ రావు ఇది విను.. లెక్కలు కావాలంటే మళ్లీ చెబుతాం. కేసీఆర్ కు ఈ వేదికగా సవాల్ విసురుతున్నా.. 25రోజుల్లో రూ.17,869 కోట్లు రుణమాఫీ చేసిన చరిత్ర దేశంలో ఎక్కడైనా ఉందా నిరూపించండి. మోదీ వస్తారో.. కేసీఆర్ వస్తారో రండి.. చర్చిద్దాం అంటు సవాల్ విసిరారు. మొదటి ఏడాదిలోనే 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన ప్రభుత్వం మా ప్రభుత్వం. ఒక్కొక్కరుగా వస్తారో, అందరూ కలిసి వస్తారో రండి.. అసెంబ్లీలో చర్చిద్దాం. రైతు రుణమాఫీ చేసిన చరిత్ర మాది.. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన చరిత్ర మాది.. రైతు బీమా తెచ్చింది కాంగ్రెస్.. వరి పంటకు రూ.500 బోనస్ ఇచ్చింది కాంగ్రెస్.. రైతు సంక్షేమం కాంగ్రెస్ పేటెంట్.. కేసీఆర్.. పాలమూరు బిడ్డలు నిన్ను పల్లకిలో మోస్తే మా గుండెలపై తన్ని వలసలు పెరిగేలా చేసింది నువ్వు కాదా? ఆనాడు పాలమూరును దత్తత తీసుకుంటా అని కేసీఆర్ అన్నాడు... కానీ పదేళ్ల ఆయన పాలనలో జిల్లాలో ప్రాజెక్టులను పూర్తి చేయలేదు. ఇవాళ మేం నారాయణ్ పేట్ -కొడంగల్ ప్రాజెక్టు పూర్తి చేస్తామంటే మాత్రం కాళ్లల్లో కట్టెలు పెడుతుండు. పాలమూరుకు నీళ్లు తెస్తామంటే కేసీఆర్, ఆయన కొడుకు, అల్లుడు అడ్డు పడుతున్నారు. మనకు వచ్చిన ఈ అవకాశాన్ని జారవిడుచుకుందామా? పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును మనం పూర్తి చేసుకోవద్దా? ఒకే సంతకంతో మన జిల్లాకు కావాల్సిన అన్ని తెచ్చుకుందాం. ఏడాదికొక 20వేల కోట్లు మా జిల్లాకు ఇవ్వాలని మీ తరపున మా మంత్రి వర్గాన్ని నేను అడుగుతా అన్నారు. నా ప్రాంత అభివృద్ధి కోసం, ఇక్కడి యువత కోసం కొడంగల్ లో పారిశ్రామిక వాడ నిర్మించాలనుకుంటే లగచర్ల చిచ్చు పెట్టి అమాయక లంబాడాలను జైల్లో పెట్టించింద్రు. వాళ్ల మాయమాటలు నమ్మి అమాయక లంబాడాలు జైలుకు పోయింద్రు... నేను ఆనాడే చెప్పిన వాళ్ల మాయ మాటలు నమ్మొద్దని. ఇంట్లో ఒకరికి ఉద్యోగం వస్తే ఒక తరం పరిస్థితే మారుతుంది... అలాంటి అవకాశం మీరు కోల్పోవద్దు. కేసీఆర్ నీ మొసలి కన్నీరు పాలమూరు జిల్లాపై కాదు. నేను ఇక్కడ పుట్టినోన్ని.. ఇక్కడి మట్టిలో కలిసే వాణ్ణి.. ఈ ప్రాంతంపై నాకంటే ఎక్కువ ప్రేమ ఎవరికి ఉంటుంది. పారిశ్రామిక వాడ తెచ్చి 25 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చే జిమ్మేదారి నాది అని భరోసా ఇచ్చారు. తోడేళ్ళు, పులులు ఎన్నో చూశా... మానవ మృగాలు మీరెంత అని బిఆర్‌యస్ నేతలపై మండి బడ్డారు. పాలమూరులో 20 లక్షల ఎకరాలకు నీళ్లు తెచ్చే బాధ్యత నాది అని అన్నారు. ఈ సభలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, దామోదరం రాజ నర్సింహా, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఉన్నత అధికారులు పాల్గొన్నారు.



## ఓటు హక్కు వినియోగం పట్ల అవగాహన కలిగి ఉండాలి

**- ఎం ఈ ఓ.కృష్ణయ్య**



**పాలమూరు మేజర్ న్యూస్:** ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు అత్యంత ప్రధానమైనదని, ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవడం పట్ల అవగాహన కలిగి ఉండాలని మహబూబ్ నగర్ రూరల్ ఎంఈఓ కృష్ణయ్య అన్నారు. శనివారం మనికొండ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మాదిరి ఎన్నికల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రెండు పోలింగ్ బూతులను ఏర్పాటు చేయగా అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ పద్మమ్మతో కలిసి ప్రారంభించారు.పాఠశాల స్థాయి నుండే ప్రజాస్వామ్య విధానాల పట్ల అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. ప్రధానోపాధ్యాయులు కె.రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాలలో ఎన్నికలు నిర్వహించడం ద్వారా ఓటు విలువ,ప్రజాస్వామ్య విలువలు బల పడుతాయని,పాఠశాలలో కమిటీల నిర్వహణకు సైతం మాదిరి ఎన్నికలు ఉపయోగపడుతాయన్నారు.ఈ కార్యక్రమ నిర్వహణ సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి,వెంకటయ్యల ఆధ్వర్యంలో నిర్వహించగా, ఎన్నికల్లో పోటీ చేసిన నలుగురు అభ్యర్థులో విఘ్నేష్ 99 ఓట్లతో గెలుపొందాడు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.నర్సప్ప, అన్వరుద్దిన్, కల్యాణి, ఎం.శ్రీరాములు, మధుసూధన్, జగదీష్ గౌడ్, వెంకటేష్, మల్లేష్, హన్మంతు, అక్తర్ హుస్సేన్, గోపీకృష్ణ, శ్రీరాములు, శైలజ, చంద్రశేఖర్, నాగయ్యలు పాల్గొన్నారు.

## ఆదివారం నుండి అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ తరగతులు ప్రారంభం

**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ పట్టణం అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పరిధిలో నూతనంగా డిగ్రీ అడ్మిషన్ లు పొందిన వారు మరియు సెకండ్ ఇయర్ ,థర్డ్ ఇయర్ వారికి డిసెంబర్ 1 (ఆదివారం) నుండి తరగతులు ప్రారంభించనున్నట్టు నెల్లికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్ పల్ %వీ%.అంజయ్య తెలిపారు. 1,3,5 వ సెమిస్టర్ తరగతులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కళాశాలలో జరిగే తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తరగతులు కేవలం ఆదివారం మాత్రమే నిర్వహించబడునని తెలిపారు. మరింత సమాచారం కోసం 7382929779 నంబర్ ను లేదా కళాశాలలో సంప్రదించాలన్నారు.

## ప్రభుత్వ తీరు మారలేదు.. అక్రమ అరెస్ట్ లు ఆగలేవు.. ఏబీవీపీ నాయకులు బాల్ రాజ్



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని.. దగాపడ్డ ఈ తెలంగాణలో విద్యార్థులను మరియు నిరుద్యోగులను ఇంత నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దిగే వరకు విద్యార్థి లోకం గర్జిస్తుందని ఏబీవీపీ నాయకులు హన్మగళ్ల బాల్ రాజ్, రాఘవేందర్ పేర్కొన్నారు. శనివారం సీఎం రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లా అమిస్తాపూర్ సమీపంలో నిర్వహిస్తున్న రైతు పండుగ కు వెళ్తున్న క్రమంలో తాము సభను అడ్డుకుంటామనే ఉద్దేశంతో పోలీసులు ముందస్తు అరెస్టులు చేసినట్టు వారు తెలిపారు. ముందస్తు అరెస్ట్ అయిన వారిలో ఏబీవీపీ నాయకులు హన్మగళ్ల బాల్ రాజ్, రాఘవేందర్ ఉన్నారు.

## నేడే తెలంగాణ సాహితి దశాబ్ది ఉత్సవాలు

**- కవి సమ్మేళనంలో కవులు పాల్గొని విజయవంతం చేయాలి**

**పాలమూరు మేజర్ న్యూస్:** నేడు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ సాహితీ దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.డి. ఖాజామైనద్దీన్, కొప్పోలు యాదయ్య, ప్రచారం ఎ కార్యదర్శి ఆర్. ప్రమోద్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక న్యూ టౌన్ లోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఉదయం 10 గంటలకు తెలంగాణ సాహితీ ఉత్సవాలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. మధ్యాహ్నం వరకు నివేదికలు, భోజనం అనంతరం మధ్యాహ్నం నుండి కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. అతిథులుగా తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాళేశ్వరం శంకరం, తెలంగాణ సాహితీ రాష్ట్ర అధ్యక్షులు వల్లభాపురం జనార్దన, ఉపాధ్యక్షులు మోహన్ కృష్ణ, వాగ్దేవి జూనియర్ కళాశాల డైరెక్టర్ విజేత వెంకటరెడ్డి హాజరు కానున్నారని, కవులు కళాకారులు, సాహితీవేత్తలు, 'రచయితలు, సాహిత్యాభిమానులు పాల్గొని కవి సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# దీక్ష చేసినోడు ధనవంతుడు అయ్యాడు

**- తెలంగాణ కోసం మరణించిన వారి మాటేమిటి - ఉద్యమాలు చేసిన వారి ఊసేది**

**- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్**




**ధరూర్ మేజర్ న్యూస్:** అయ్యా బీఆర్ఎస్ నాయకుల్లారా..! కాంగ్రెస్ ను విమర్శించే అర్హత మీకు లేదని శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధికారం ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్ మాట్లాడుతూ సకలజనుల సౌభాగ్యమే కాంగ్రెస్ ధ్యేయం. అన్ని కులమతాలను సమానంగా అభివృద్ధి చేయడమే, కాంగ్రెస్ నైజం. కాంగ్రెస్ పెట్టిన భిక్షే తెలంగాణ. ఇది మరిచి మాట్లాడే వారు మూరు?లు. ఎందుకంటే తెలంగాణ పేరు చెప్పి దొంగ దీక్ష చేసి ధనవంతుడు అయ్యాడు కేసీఆర్.మరి అదే తెలంగాణ కోసం మరణించిన వారి కుటుంబాలు మరుగున పడిపోయాయి . ఉద్యమాలు చేసిన వారు ఒసే లేకుండా పోయారు.ఇది గత ప్రభుత్వ చరిత్ర . గత పది ఏళ్ల పాలనలో, అగ్రకులాల వారే ఆధిపత్యం చెలాయిస్తూ, బాగుపడడం జరిగింది. కానీ అప్పులు చేసుకొని ఉద్యమాలు చేసిన వారి పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది. అందుకే గత ప్రభుత్వాన్ని సకలజనులు కూకటి వేళ్ళతో పెకిలించారు అనేది గుర్తుంచుకోవాలి. కెసిఆర్ దొంగ దీక్ష వలన తెలంగాణ రాలేదు అనేది జగమెరిగిన సత్యం. కేవలం సకలజనులు పోరాడితేనే కాంగ్రెస్ పార్టీ గుర్తించి తెలంగాణ కలను సహకారం చేసింది .ఇది గత అసెంబ్లీలో కేసీఆర్ ఒప్పుకున్నాడు. టిఆర్ఎస్ నాయకులు అందితే జుట్టు అందకపోతే కాళ్లు అన్న చందంగా ఉంది. ఇకనైనా మీ ఊక దంపుడు ఉపన్యాసాలు మాని, అభివృద్ధి వైపు నడిపిస్తున్న కాంగ్రెస్ పార్టీకి సహకరించాల్సిందిగా కోరుతున్నాం.లేకపోతే గత పార్లమెంట్ ఎన్నికలలో పట్టిన గతే భవిష్యత్తులోనూ పడుతుందన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ తాలుకా సీనియర్ నాయకులు శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, భాస్కర్ యాదవ్, అల్వాల రాజశేఖరరెడ్డి, ధరూర్ రవి,జయకృష్ణ, రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

# మాదిగల మహా గర్జనను విజయవంతం చేద్దాం



**గండీడ్ మేజర్ న్యూస్:** జనవరి 19న హైదరాబాద్ లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే మాదిగల మహా గర్జనను విజయవంతం చేయాలని గండీడ్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్నారం దస్తయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు జంగల్ల వెంకటయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దెల్లి జంబులయ్య ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దెల్లి జంబులయ్య మాట్లాడుతూ మాదిగల హక్కుల కోసం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆధ్వర్యంలో నిరంతరంగా పోరాటం చేస్తూ మాదిగల వర్గీకరణను త్వరగా పూర్తి చేయించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ఎస్సీలను ఏ,బి,సి,డి లుగా వర్గీకరణ చేసిన తర్వాతనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని అన్నారు.డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ 12 లక్షల రూపాయల అభయా హస్తం పథకం అమలు చేయాలని, ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన నిరుపేదలకే అందే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని, రాష్ట్రంలోని డప్పు,చెప్పు వృత్తిదారులకు 4000 రూపాయల పింఛన్ ప్రకటించాలని,అసైన్డ్ భూములను రెగ్యులరైజ్ చేసి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జనవరి 19న నిర్వహించే మాదిగల మహా గర్జన సభను విజయవంతం చేసేందుకు మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహించే బైకు ర్యాలీకి మాదిగ,మాదిగ ఉప కులాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బైక్ ర్యాలీలను విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి దొబ్బలి అంజన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాలే రమేష్,రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మెట్టు అంజమ్మ,జిల్లా అధికార ప్రతినిధి కాలే నరేందర్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాలే యాదయ్య,మాజీ ఎంపిటిసి బాలయ్య,ముసిరిప ఆశన్న, నాయకులు గాజపాక హనుమంతు, బాలకృష్ణయ్య, కుందేటి కిష్టయ్య, చెన్నయ్య, వెంకటయ్య, వివేక్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్




**జడ్చర్ల మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఫుడ్ పాయిజన్ సంఘటనల నేపథ్యంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన ప్రభుత్వ ప్రభుత్వ పాఠశాలల బంద్ జడ్చర్లలో విజయవంతం అయింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం గడుస్తున్న ఇప్పటివరకు విద్యారంగానికి మంత్రిని కేటాయించక పోవడం సిగ్గుచేటని వారు అన్నారు. రాష్ట్రంలో మద్యానికి మంత్రి ఉన్నాడు కానీ విద్యారంగానికి మంత్రి లేకపోతే శోచనీయమని అన్నారు. చదువుకోవడానికి ప్రభుత్వ పాఠశాలకు వస్తున్న బడుగు బలహీన వర్గాల పిల్లలకు సరైన భోజనం అందించక పోవడం దురదృష్టకరమని అన్నారు . ప్రతి పాఠశాలకు, గురుకులాలకు, కేజీబీవీలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని మాయమాటలు చెప్పడం తప్ప ఆచరణలో మాత్రం అలాంటి పరిస్థితి కనబడటం లేదని అన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, లేనిచో ఎమ్మెల్యేలను, మంత్రులను రోడ్లపై అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బన్నీ, శివ, కార్తీక్, నరేష్, సురేష్ పాల్గొన్నారు.

## ఐజ పట్టణంలో లారీ ఢీ కొని ద్విచక్ర వాహనదారుడు మృతి



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణం లోని నర్సప్ప గుడి వెనక నివాసం ఉంటున్న చేనేత కార్మికుడు నేష తిమ్మప్ప అలియాస్ తిమ్మారెడ్డి వయసు 38 నిన్న రాత్రి నిత్య అవసరాల కొరకు మార్కెట్ కి వెళ్ళి ద్విచక్రం వాహనం పై తిరిగి ఇంటికి వస్తుండగా రాత్రి ఎనిమిది గంటల సమయంలో కేబిఎస్ బ్యాంక్ దగ్గర అటుగా వస్తున్న లారీ ఢీ కొన్నది తీవ్ర గాయాలు కావడం తో అక్కడ ఉన్నవారు వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా వెంటనే చికిత్స కోసం కర్నూల్ హాస్పిటల్ కి తీసుకుని వెళ్ళారు చికిత్సపొందుతూ ఈరోజు తెల్లవారుజామున మూడు గంటల గంటలకు గాయపడిన వ్యక్తి నేష తిమ్మప్ప అలియాస్ తిమ్మారెడ్డి మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు ఒక కొడుకు ఉన్నారు చేనేత కార్మికుల బతుకులు రెక్కాడితే కాని డొక్కాడని పరిస్థితిలో ఇలా ప్రమాదం జరిగి ఇంటికి పెద్ద దిక్కు మృతి చెందాడని భార్యా పిల్లలు కన్నీరు మున్నీరవుతున్నారు,మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం పోస్టుమార్టం నిమిత్తం గద్వాల ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్నాం అని అయిజ ఎస్సై విజయ భాస్కర్ తెలిపారు.

# విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోరా...!

**- విద్యాశాఖ ను ముఖ్యమంత్రి దగ్గర పెట్టుకొని నిర్లక్ష్యం వహించడం సరికాదు...?**

**- ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు అశోక్... - ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రశాంతంగా పాఠశాలల బంద్...**



**బాలానగర్, మేజర్ న్యూస్ :** విద్యాశాఖను ముఖ్యమంత్రి దగ్గర పెట్టుకొని నిర్లక్ష్య వహించడంతోపాటు? విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ! భారత ఉద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతమైందని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు అశోక్ తెలిపారు. బాలానగర్ ప్రభుత్వ బాలుర, మరియు బాలికల పాఠశాలలను బంద్ చేయించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ చూసిన కూడా విద్యార్థులు ఫుడ్ పాయిసన్ అయి అనారోగ్యపాలవుతున్నారని కనీసం విధార్థులకు నాణ్యమైన భోజనం కూడా అంధిచే పరుస్థితిలో ప్రభుత్వం లేదని! పేర్కొన్నారు. విద్యార్థుల పట్ల ఎటువంటి కనికరం లేకుండా ఇంత నిర్లక్ష్యం పనికిరాదని, ఇప్పటికైనా విధార్థులకు నాణ్యమైన భోజనం కల్పించి వారి ఆరోగ్యం పట్ల శ్రేద్ద తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చంటి, హమీద్, ఆనంద్, వెంకట్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కోత దశలో దోమకాటు రైతులకు పంట నష్టం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** ఆరుగాలం కష్టపడి పండించిన పంట కోత దశలో నష్ట కావడంతో రైతుల బాధ వర్ణాతీతం అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ ఏడాది రైతులు పెద్ద మొత్తంలో వరి పంట వేసుకున్నారు దాదాపు అధికారుల అంచనా ప్రకారం మండలంలో 12 వేల హెక్టార్లలో వరి పంట వేసుకున్నారు చేతికొచ్చే దశలో వరి పంటకు సుడిదోమ కాటు వల్ల వరి పంట నష్టం వాటిల్లిందని రైతులు తెలిపారు వరి పంట చేతికొచ్చే దశలో దోమ కాటు వల్ల పురుగుల మందు స్ప్రే చేసినప్పటికీ ఉపయోగం లేకుండా పోతుందని దీంతో రైతులు పంటకు పురుగుల మందులు స్ప్రే చేయకుండా వదిలిపెడుతున్నారు వరి పంట నేలకు వంగి తాలు వస్తుందని సరైన పంట రాక నష్టపోతున్నామని రైతులు అంటున్నారు లక్షల రూపాయలు రుణాలు తీసుకొచ్చి వరి పంట వేసామని అప్పులు ఎలా తీర్చాలో అని రైతులు ఆవేదన చెందుతున్నారు.

## ఆదివారం అమావాస్య పురస్కరించుకొని నేడు కోట్ల ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



**కొత్తకోట మేజర్ న్యూస్ :** కార్తీకమాసం ఆదివారం అమావాస్యను పురస్కరించుకొని కోట్ల ఆంజనేయస్వామికి తమలపాకులు వడమాలతో పూజించటం వలన సకల దోషాలు, మంత్ర సంబందమైన పీడలు తొలగునని కోట్ల ఆంజనేయస్వామి అర్చకులు రామాచార్యులు అన్నారు. కార్తీక మాసం ఆదివారం అమావాస్య సందర్భంగా కోట్ల ఆంజనేయస్వామి ఆలయంలో అమృత ఘడియల్లో పరమేశ్వరుడికి రుద్రాభిషేకం, కోట్ల సీతరామాంజనేయ స్వాములకు ప్రత్యేక అభిషేక ఆకుపూజ కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. కావున భక్తాదులు పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కృపా కాటాక్షాలకు పాత్రులు కాగలరని కోరారు.

### న్యాయవాదులు వృత్తి ధర్మంలో అభాగ్యులకు అండగా నిలవాలి...

### లా కళాశాల వార్షికోత్సవ వేడుకల్లో వనపర్తి ఎమ్మెల్యే తోడి మెగా రెడ్డి....




**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ధర్మాన్ని న్యాయాన్ని పరిరక్షించడంతోపాటు వృత్తి ధర్మంలో న్యాయవాదులు అభాగ్యులకు అండగా నిలవాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేగా రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం వనపర్తి పట్టణంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్ లో నిర్వహించిన ఎస్ డీ ఎం లా కాలేజ్ ప్రథమ వార్షికోత్సవం, ప్రెషర్స్ డే కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై మాట్లాడారు ఎలాంటి హెూదాలో ఉన్న వ్యక్తులను సైతం ప్రశ్నించే హక్కు కేవలం న్యాయవాదులకు మాత్రమే ఉంటుందని ఇలాంటి న్యాయవాద విద్యను అభ్యసించే ప్రతి ఒక్క విద్యార్థి న్యాయాన్ని కాపాడాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు న్యాయవ్యవస్థ చాలా పటిష్టమైనదని సందర్భాలు వేరైనా కాలాతీతమైన న్యాయమే గెలుస్తుందని ఆయన అన్నారు ఈ సందర్భంగా పరీక్షలలో ఉత్తీర్ణులైన మొదటి సంవత్సరం విద్యార్థులకు%ఎ% ఎమ్మెల్యే మెడల్లను బహుకరించారు .అదేవిధంగా మొదటి సంవత్సరం విద్యాభ్యాసం కోసం కాలేజీలో చేరిన విద్యార్థులందరికీ గుర్తింపు కార్డులను ఎమ్మెల్యే అందజేశారు కార్యక్రమంలో ప్రిన్సిపల్ భాస్కర్, కళాశాల ఎగ్జిక్యూటివ్ నెంబర్ అనంతరాజు, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ ప్రముఖ వైద్యుడు పగిడాల శ్రీనివాస్, పొల్కేపహాడ్ గ్రామ మాజీ సర్పంచ్ సత్యశీల రెడ్డి కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల ఆధ్వర్యంలో బిజెపిలో చేరిన ఉందే కోటి ఆంజనేయులు..



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణానికి చెందిన 2009 తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు బీఆర్ఎస్ వనపర్తి జిల్లా బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడుగా పనిచేసిన ఉందెకోటి ఆంజనేయులు బీఆర్ఎస్ పార్టీలో ఆత్మగౌరవం చంపుకొని పనిచేయలేక, ప్రధాని నరేంద్ర మోడీ గారు చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై దేశం కోసం ప్రజల కోసం సేవ చేయాలనీ నిర్ణయించుకొని ఆ పార్టీకి రాజీనామా చేసి బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ ఆద్వర్యంలో శనివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్ చీతులమీదుగా బీజేపీ కండువా కప్పుకొని పార్టీ లో చేరారు డాక్యుమెంట్ రైటర్ నాగరాజు కూడా ఎంపీ ఈటెల రాజేందర్ గారి సమక్షంలో పార్టీలో చేరడం జరిగింది. ఉందెకోటి ఆంజనేయులు భార్య తన కౌసల్య ను గత మున్సిపల్ ఎన్నికలలో 23వ వార్డు కౌన్సిలర్ బిఆర్ఎస్ అభ్యర్థి గా పోటీచేయించడం జరిగింది. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు కె.మాధవ రెడ్డి,ఏ.రామన్ గౌడ్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మందకృష్ణ మాలలపై నీ దుష్ప్రచారం మానుకో

- మందకృష్ణ మాలల సత్తా చూపిస్తాం
- నీ చరిత్ర డిసెంబర్ ఒకటో తేదీన వెల్లడిస్తాం
- మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి తుమ్మల రవికుమార్



**అలంపూర్ మేజర్ న్యూస్ :** రెండు తెలంగాణ రాష్ట్రాలలో మందకృష్ణ మాదిగ తమ ఆశ్రమం పెంచుకుంటూ మాదిగ సోదరులను మోసం చేస్తూ ఎస్సి వర్గీకరణ విభజించాలని అటు తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నరేంద్ర మోడీ ఇస్తున్న లక్షల కోట్ల ఆస్తులను తాను సంపాదించుకొని మాదిగ జాతికి మోసం చేస్తూ ఎస్సి వర్గీకరణను ముందుకు తీసుకువస్తూ ఎంతవరకు న్యాయం చేస్తామని ప్రశ్నించారు గత 30 సంవత్సరాలుగా మాదిగ సోదరులకు మభ్యపెడుతూ ఎస్సి వర్గీకరణ విషయంలో మాల మాదిగలకు చిచ్చు పెడుతూ నీ యొక్క స్వలాభాల కొరకు ఎందుకు ఇలా చేస్తున్నావని ఆయన ప్రశ్నించారు వాస్తవంగా ఏ ఉద్యోగాలలో అయినా ప్రతి మాల మాదిగ చదువుకున్న విద్యార్థులు వాటిలో ఫలితాలు వచ్చిన తర్వాతనే ఉద్యోగాలు వస్తాయని ఈ విషయం మీకు తెలియదా ఎందుకు మాల మాదిగలపై నీవు రెచ్చగొడుతున్నామని అన్నారు మీ యొక్క నిజ స్వరూపం త్వరలో రెండు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తెలుస్తాది అని అన్నారు. రెండు తెలంగాణ రాష్ట్రాలలో ఉన్న మాదిగ సోదరులు నిజస్వరూపం మందకృష్ణ తెలుసుకొని మాట్లాడాలని వాస్తవంగా కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాదిగల ను మరియు మాలలను విభజించి పరిపాలలించాలని అంశాలను ముందుకు తీసుకువస్తున్నాడని తెలిపారు వాస్తవంగా పార్లమెంటులో వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టాల్సిన ఆలోచన నరేంద్ర మోడీకి ఉందని కానీ నరేంద్ర మోడీ పార్లమెంటులో ఎందుకు వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టకుండా దొంగచాటుగా సుప్రీంకోర్టులో న్యాయమూర్తితో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టడం సబబు కాదని అన్నారు డిసెంబర్ ఒకటో తేదీన మాలల సింహ గర్జన విషయంలో అన్ని పార్టీలకు మాలలు సమాధానం చెప్తారని అన్నారు. పంజాబ్ రాష్ట్రంలోని చమర్లు నాన్చమర్లు విభజించి రిజర్వేషన్లు కల్పించడం జరిగింది ఆ సమయంలో లేడు మరి ఇప్పుడు రెండు తెలంగాణ రాష్ట్రాలలో ఏబిసిడి వర్గీకరణ అంటూ మందకృష్ణ మాదిగ రొటేషన్ సిస్టం ఏర్పాటు చేస్తూ మళ్ళీ రిమిలేరు విధానాన్ని ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమని మందకృష్ణను తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి తుమ్మల రవికుమార్ ప్రశ్నించారు. డిసెంబర్ ఒకటో తేదీన జరిగే మాల సింహ గర్జనకు తెలంగాణ రాష్ట్రంలోని మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మాల సోదరులందరూ లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## పదవీ విరమణ ఉద్యోగానికె.. ప్రజాసేవకు కాదు...

- రిటైర్మెంట్ తర్వాత సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలి...
- జిల్లా సాయుధ దళాల అదనపు ఎస్పి వీరారెడ్డి...




**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** పదవి విరమణ కేవలం ఉద్యోగానికి మాత్రమేనని ప్రజాసేవకు కాదని రిటైర్మెంట్ అనంతరం సమాజ అభివృద్ధిలో పదవి విరమణ పొందిన పోలీసులు తమ వంతు పాత్ర పోషించాలని వనపర్తి జిల్లా సాయుధ దళాల అదనపు ఎస్పీ వీరారెడ్డి పిలుపునిచ్చారు. పోలీస్ శాఖలోఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మరియు వనపర్తి వివిధ పోలీస్టేషన్లలో కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఎస్సైగా 36 సంవత్సరాల పాటు విధులు నిర్వర్తించి శనివారం పదవీ విరమణ పొందిన వనపర్తి జిల్లా ఆత్మకూరు ఏఎస్సై, బీచుపల్లి ని శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాసాయుధ దళాల అదనపు ఎస్పీ వీరారెడ్డి శాలువ,పూలమాలలతో ఘనంగా సత్కరించి వారి సేవలను అభినందించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. పదవీ విరమణ సమయంలో ప్రతి ఉద్యోగికి సంతోషం, బాధ రెండూ ఉంటాయన్నారు. పదవీ విరమణ తర్వాత ఒక కొత్త జీవితం మొదలవుతుందని, ప్రతి ఒక్కరూ ఎదో ఒక వ్యాపకం పెట్టుకోవడం ద్వారా నచ్చిన రంగంలో ముందుకు సాగాలని సూచించారు. పదవీ విరమణ తర్వాత ఖాళీగా ఉంటే నిరుత్సాహం ఏర్పడుతుందని అలా కాకుండా సంతోషంగా కుటుంబంతో గడపాలని చెప్పారు. పదవీ విరమణ తర్వాత వచ్చే మొత్తాలను ప్రయోగాలు చేయకుండా ప్రణాళికాయుతంగా వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికీ ఉద్యోగ విరమణ తప్పదని అయితే అదే సమయంలో ఉద్యోగం చేస్తూనే తమ కుటుంబాలను సంతోషంగా ఉండేలా చేసుకున్న పోలీసు అధికారులు ఉద్యోగ విరమణ తర్వాత మరింత చురుకుగా జీవన విధానాన్ని మలచుకోవాలన్నారు. ఏ రంగంలోనైనా కష్టపడి పని చేసినప్పుడే అందుకు తగిన గుర్తింపుతో పాటు ఉన్నత స్థానాలకు చేరుకోగలమన్నారు. పోలీస్ ఉద్యోగం ద్వారా ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం గర్వకారణమన్నారు. న్యాయం కోసం ఎదురు చూసే బాధితులకు అండగా నిలిచే అవకాశం పోలీసు ఉద్యోగం ద్వారా లభిస్తుందని, పోలీస్ ఉద్యోగం ఎంతో ఉన్నతమైనదని చెప్పారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన జీపీఫ్ , ఇన్సూరెన్స్, భద్రత సాంక్షన్ బిల్స్ అందజేశారు. రావాల్సిన బెనిఫిట్స్ ను త్వరగా అందేలా చూడాలని సెక్షన్ అధికారులను ఆదేశించారు.ఈ పదవీ విరమణ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్, అప్పలనాయుడు, ఆత్మకూరు ఎస్సై, నరేందర్, సూపరింటెండెంట్లు, సయ్యద్ ఇంతియాజ్, రాజవర్ధన్, సినియర్ అసిస్టెంట్, వినోద్,ఎస్పీ సీసీ, మధు, పదవి విరమణ పొందుతున్న ఏ ఎస్సై, బీచుపల్లి, కుటుంబ సభ్యులు జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## కులగణన విషయంలో హైకోర్టు తీర్పును గౌరవించాలి: మాదాసి/మాదారి కురువ సంఘం



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల పరిధిలో ఉన్న మాదాసి మాదారి కురువ సంఘం సభ్యులు కుల గణన విషయంలో హైకోర్టు చెప్పిన తీర్పును అనుసరిస్తూ ఐజ మండలంలో మాదాసి కురువ మదారి కురువ ప్రజలు ఎక్కువగా ఉన్నట్లు మాదారి కురువ సంఘం సభ్యులు తెలిపారు. కాబట్టి ప్రస్తుతం జరుగుతున్న కులగణనలో హైకోర్టు ఉత్తర్వులో మాదాసి కురువలను మా దారి కురువలను అదేవిధంగా కులగణలో పొందుపరచుకోవాలని తెలిపినట్లు వారు ఐజ మండల ఎంపీడీవో కు వినతి పత్రంను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మాదాసి కురువ మాదారి కురువ ప్రజలు చాలా వెనుకబాటులో ఉన్నారని వారందరినీ ముందుకు తీసుకెళ్లాలి అంటే వారిని హైకోర్టు ఉత్తర్వు ప్రకారం సమాజంలో ప్రతి విషయంలో ముందుకు తీసుకెళ్లాలంటూ అప్పుడే సమానత్వం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐజ సింగల్ విండో మాజీ అధ్యక్షులు సంకపురం రాముడు, కేశవరం మాజీ సర్పంచ్ ఠాగూర్ కృష్ణ, ఐజ మండల బిఆర్ఎస్వీ అధ్యక్షులు బింగిదొడ్డి మత్తాలి, గీతాంజలి వెంకటేష్, అయోధ్య రాముడు, కురువ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి..

### బ్లాజమ్స్ ప్లే వే స్కూల్లో లో సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్...





**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణంలో 30 వ వార్డు లోని జంగిడిపురం బ్లాసమ్స్ ప్లే వే స్కూల్ నందు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ 30 వ వార్డ్ కౌన్సిలర్ వాకిటి శ్రీధర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు ఈ సందర్భంగా వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ పిల్లల లో ఉన్న సృజనాత్మక శక్తి నీ వెలికితీయడానికి ఇలాంటి సైన్స్ ఎగ్జిబిషన్ లు ఉపయోగ పడతాయని నేటి బాల బాలికలు రేపటి భారతదేశ శస్త్రవేత్తలు గా ఎదుగుతారని అలాంటి స్ఫూర్తి తో విద్యార్థులు ముందుకు వెళ్లాలని కొనియాడారు విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రయోగ స్టాల్స్ నూతన ప్రయత్నాలు చూపరులను ఆకట్టుకున్నాయి విద్యార్థులను మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ అభినందించారు కార్యక్రమంలో కౌన్సిలర్ రహీమ్ ఉన్నీసా బేగం అనురాధ సుధాకర్ అధ్యాపకులు తల్లి తండ్రులు ఉపాద్యని ఉపాధ్యాయులు పోల్గొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన. విద్య అధికారి చంద్రుడు..



**వెల్దండ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కుప్పగండ్ల ఎంపీ యు పి ఎస్ పాఠశాలను శనివారం మండల విద్యాధికారి చంద్రుడు. ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా. పాఠశాలలోని. పలు రికార్డులను. ఉపాధ్యాయుల విద్యా బోధన తీరును. సమయపాలన. విద్యార్థుల వ్యక్తిగత సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యమైన భోజనం అందించేలా వంట ఏజెన్సీ నిర్వాహకులకు ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### రైతు మహాసభకు బయలుదేరిన అమ్రాబాద్ మండల ప్రజలు



**అమ్రాబాద్ మండలం మేజర్ న్యూస్ :** అమ్రాబాద్ టౌన్ లో ఈరోజు జరిగే రైతు పండుగ కార్యక్రమం ఛలో మహబూబ్ నగర్ అమిస్తాపూర్ లో జరిగే భారీ బహిరంగ సభకు రైతుబిడ్డ -రైతునేస్తం కార్యక్రమముకు బయలుదేరిన రైతులతో పాటు అమ్రాబాద్ ఎమ్మార్వో శైలేంద్ర కుమార్ ఎంపీడీవో వెంకటయ్య డిప్యూటీ తాసిల్దార్ రాఫ్ సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్ అమ్రాబాద్ గ్రామ ప్రజలు మహిళలు యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సీఎం రేవంత్ రెడ్డి రైతు మహాసభకు బయలుదేరినారు.

## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ చాటిన పేట దివ్యాంగులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో ఈ నెల 27, 28 తేదీలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వికలాంగుల క్రీడా పోటీలలో నారాయణపేట జిల్లా దివ్యాంగ క్రీడాకారులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో జిల్లా నుంచి జోసెఫ్, మౌనిక, ఆశమ్మ, జ్యోతి, నాగమ్మ, ఆంజనేయులు, లక్ష్మి, షిరిష, పాల్గొనగా జోసెఫ్ షాట్ పుట్ బాలుర ఆర్థోపెడిక్ జూనియర్ విభాగంలో రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి సాధించగా, సీనియర్ అంధుల రన్నింగ్ మరియు షాట్ పుట్ లో రెండవ బహుమతులను నాగమ్మ గెలుచుకుంది. అలాగే ఆర్థోపెడిక్ జూనియర్ విభాగం క్యారమ్ లో శిరీషా రెండవ బహుమతి సాధించి, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ డైరెక్టర్ బి శైలజ చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు. కాగా రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను శనివారం జిల్లా సంక్షేమ అధికారి జయ, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

## సీఎం రేవంత్ రెడ్డి సభకు తరలి వెళ్లిన వనపర్తి 1 వ వార్డు కాంగ్రెస్ కార్యకర్తలు..



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి,పాలమూర్ ముద్దు బిడ్డ, ఎనముల రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లా అమిస్తాపూర్ దగ్గర శనివారం నిర్వహిస్తున్న రైతు పండగా బారి బహిరంగ సభ కు వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వంగా పేరుగాంచిందని రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్ చుక్క రాజు తెలిపారు.

### శ్రీమద్ భగవద్గీత కంఠస్థ పోటీలో కెపిఎస్ విద్యార్థుల చక్కటి ప్రతిభ



**కొత్తకోట మేజర్ న్యూస్ :** శ్రీమద్ భగవద్గీత కంఠస్థ పోటీలో కొత్తకోట పీపుల్ స్కూల్ విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచారు. తిరుమల తిరుపతి దేవస్థానములు తిరుపతి హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో 2024 గీతా జయంతి ఉత్సవాలు పురస్కరించుకుని శ్రీమద్ భగవద్గీత కంఠస్థ పోటీలు వనపర్తి జిల్లా శ్రీ సరస్వతి శిశు మందిర్ లో ఆదివారం ఉదయం విద్యార్థులకు భగవద్గీత కంఠస్థ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో కెపిఎస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ద్వితీయ తృతీయ స్థానాలను అందుకున్న సందర్భంగా విద్యార్థులకు నగదు బహుమతితోపాటు సర్టిఫికెట్లు అందించి అభినందించారు.

## రైతు పండగ ఉత్సవాలకు బయలుదేరిన నాయకులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా భూత్పూర్ మండలం అమిస్తాపూర్ లో జరిగే రైతు పండగ ఉత్సవాలకు శనివారం కల్వకుర్తి పట్టణంలోని పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు, ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రైతు పండగ ఉత్సవాలకు వెళ్లే బస్సులను జెండా ఊపి ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, తహసిల్దార్ ఇబ్రహీం, నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, అశోక్ రెడ్డి, భూపతి రెడ్డి, సురేందర్ రెడ్డి, జిల్లెల్ల రాములు, కౌన్సిలర్ గోరెటి శ్రీనివాసులు, సంజీవ్ యాదవ్, పసుల శ్రీధర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, శాన్వాజ్ ఖాన్, జమ్ముల శ్రీకాంత్, సంతు యాదవ్, శేఖర్, సైదుల్ యాదవ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, పాండురంగారెడ్డి, ఆరిఫ్, నాని యాదవ్, తదితరులు ఉన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని తాండ్ర గ్రామంలో రైతు పండగ కు పెద్ద సంఖ్యలో రైతులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు, ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కాయితీ ఆశాదీప్ రెడ్డి రైతు పండగకు బయలుదేరే బస్సులను జండా ఊపి ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆశాదీప్ రెడ్డి మాట్లాడుతూ రైతుల కళ్ళల్లో ఆనందం తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు, రైతు పండగ ఉత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రైతులు తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరికి ఈ ఫైలింగ్ పై అవగాహన కలిగి ఉండాలి - జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తెలంగాణ జ్యుడీషియల్ అకాడమీ ఆదేశానుసారం జిల్లా న్యాయస్థానం ప్రాంగణంలో కోర్టు సిబ్బంది 57 మందికి ఈ సిటీ - 11-2024 సామర్థ్య పెంపుపై ఈ ఫైలింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు జ్యోతి ప్రజ్వల్లన చేసి ప్రారంభించారు . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఈ ఫైలింగ్ అవగాహన కమ్యూనికేషన్ స్కిల్స్ ఎంతో ఉపయోగపడతాయి కంప్యూటర్ స్కిల్స్ వల్ల మనం ఎక్కడ ఉన్నా మొబైల్ ఫోన్ ద్వారా కోర్టులో జరిగే కేసు విచారణ వాయిదాలు కోర్టు ప్రొసీడింగ్స్ అన్ని మనం సులభతరంగా తెలుసుకోవచ్చు న్యాయవాదులు వారి ఆఫీసు నుంచే ఈ ఫైలింగ్ చేసుకొని సదుపాయం కల్పించబడింది ఫ్యూచర్లో పేపర్ లెస్ కోర్టుగా మార్చాలి అని ఈరోజును హిస్టారిక్ డే గా ఈ ఫైలింగ్ సిస్టం ఎక్స్పర్ట్ గా కావాలి 3.0 నుంచి 4.0 గా అప్డేట్ చేయబడింది ఈ ట్రైనింగ్ వల్ల హిస్టారిక్ మూమెంట్ మంచి ఫౌండేషన్ నాగర్కర్నూల్ జిల్లా జ్యుడీషియల్ డిస్ట్రిక్ట్ గా రాష్ట్రంలోనే మంచి పేరు తీసుకురావాలని ఆయన తెలిపారు. మన జిల్లా మన జిల్లా పరిధిలోని కల్వకుర్తి అచ్చంపేట కొల్లాపూర్ నాగర్ కర్నూల్ ప్రాంతాల్లో మీసేవ కేంద్రాలను కోర్టు ప్రాంగణంలోనే ప్రారంభించడం జరిగింది. ఎలాంటి కక్షిదారులకు కేసు విషయం గురించి తెలుసుకోవచ్చు ప్రెస్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా ప్రతినిధులు ఇలాంటి ప్రోగ్రామ్ ను కక్షిదారులకు చేరవేసే విధంగా కృషి చేయాలి అన్నారు . ప్రెస్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో సీనియర్ సివిల్ జి సబితా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ మౌనిక న్యాయశాఖ ఉద్యోగులు పత్రిక సోదరులు పాల్గొన్నారు.

## పెద్ద ధన్వాడ ఇథనాల్ కంపెనీ నిర్మాణం ఆపాలంటూ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసిన 14 గ్రామాల ప్రజలు

**- అమరుడు చిన్న తాండ్రపాడు పురుషోత్తం వర్ధంతి సందర్భంగా ఇథనాల్ కంపెనీ నిర్మాణం ఆపాలంటూ సభ**

**- 14 గ్రామాల నుండి మహిళలు పిల్లలు పెద్దలు గ్రామ పెద్దలు భారీ ఎత్తున పాల్గొన్నారు**



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల పరిధిలోనీ చిన్న తాండ్రపాడు పెద్దధన్వాడ గ్రామంలో నిర్మించబోతున్న ఇథనాల్ కంపెనీ నిర్మాణం ఆపాలంటూ గత కొన్ని నెలలుగా ఆందోళనలు చేస్తున్న రైతులు ప్రజల గురించి మనం వార్తల్లో చూస్తున్నం, చదువుతున్నం. ఇప్పుడు ఆ ఉద్యమంను తీవ్రతరం చేస్తూ ప్రాణాలైన అర్పిస్తాము కానీ ఇథనాల్ కంపెనీ రానివ్వం, అంటూ చిన్న తాండ్రపాడు గ్రామంలో అమరుడు పురుషోత్తం రావు 24వ వర్ధంతి సంస్మరణ దినోత్సవాన్ని స్మరించుకోవడం జరిగింది. అనంతరం రాజోలి మండలంలోని పెద్దదన్వాడ గ్రామంలో నిర్మిస్తున్న ఇతనాల కంపెనీ రద్దు చేయడం గూర్చి చుట్టూ సుమారు 14 గ్రామాల ప్రజలు దాదాపుగా రెండువేల మంది ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు పాల్గొని మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా వచ్చిన రాఘవచారి (పాలమూరు ఉమ్మడి జిల్లా అధ్యయన వేదిక కన్వీనర్) మాట్లాడుతూ ఇథనాల్ కంపెనీ గూర్చి ధన్వాడ గ్రామమే కాదు చుట్టుపక్కల గ్రామాల ఏ గ్రామపంచాయతీలో తీర్మానం చేయలేదు. ఏ గ్రామ పంచాయితీ పర్మిషన్ ఇవ్వలేదని అటువంటి కంపెనీకి ప్రభుత్వం ఎలా అనుమతులు ఇస్తుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల అనుమతి లేనిది గ్రామ పంచాయతీల ఉత్తర్వులు లేనిది ఇత్తనాల కంపెనీలు ఎలా నిర్మిస్తారని ప్రశ్నించారు.పచ్చని పంటపొలాలు గల భూములకు విషతుల్యమయ్యే కంపెనీలకు ఎలా అనుమతిస్తారు. ఒక అధికారిని అడిగితే మా సర్వేలో వన్యప్రాణులు లేని అడవి కాబట్టే అనుమతులు ఇచ్చారని చెప్పాడట. వన్యప్రాణుల కున్న విలువ కూడా మనుషులకు లేకపోయిందని ఇటువంటి దుర్మార్గపు పాలన వ్యవస్థలో జీవిస్తున్నందుకు సిగ్గుగా ఉందని ఆవేదన వ్యక్తంచేశారు.ప్రజాస్వామ్యంలో ప్రజలే కీలక పాత్ర అని,ప్రజలే కీలక పాత్ర పోషించే ప్రజాస్వామ్యంలో కేంద్రం ప్రజలను ఇంత హీనంగా చూస్తుందంటే చాలా బాధగా ఉందని అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వాసి సీఎం రేవంత్ రెడ్డి ఈమధ్యనే మన రాష్ట్రంలోనే ఒక ఇథనాల్ కంపెనీని రద్దు చేశాడని అలాగే మన ప్రాంతంలోని అనుమతులులేని ఈకంపెనీని కూడా రద్దు చేయాలని అన్నారు.సభకు వచ్చిన పెద్దలు మాట్లాడుతూ ఈప్రాంతంలో ఇథనాల్ కంపెనీని అడ్డుకొడానికి ఎంతటి త్యాగానికైనా సిద్ధమని కరెన్సీకి ఇచ్చిన విలువ మానవమానుగడకు ఈప్రభుత్వాలు ఇవ్వడం లేదని అటువంటి ప్రభుత్వాలతో మాకు పనిలేదని ప్రభుత్వాలను దుయ్యబట్టారు. ఈకార్యక్రమంలో జ్యోతక్క (చైతన్య మహిళా సంఘా%శీ% రాష్ట్ర కన్వీనర్ మరియు కుటుంబ సభ్యులు),రహమాన్ జనం సాక్షి ఎడిటర్, సుభాన్ (సభాఅధ్యక్షులు)సుధాకర్ గౌడ్ (టీడీపీ)విజయబాస్కరెడ్డి పౌరహక్కుల నాయకులు,మరియు 14 గ్రామాల ప్రజలు పెద్దఎత్తున తరలి వచ్చి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పాటుపడదాం - డి ఇ ఓ గోవిందు రాజులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దామని నారాయణపేట డి ఇ ఓ గోవింద రాజులు అన్నారు. జిల్లా విద్యాధికారిగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన గోవిందరాజులు ను పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు యాదగిరి జనార్దన్ రెడ్డి గౌరవాధ్యక్షులు తిరుపతి సంఘ బాధ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలుతెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి గోవిందరాజులు గారు మాట్లాడుతూప్రభుత్వ బడులను పరిరక్షించుకునే బాధ్యతను అందరు తీసుకోవాలని, ప్రభుత్వ బడులలో చదువుకునే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే బృహత్తర బాధ్యతను ఉపాధ్యాయులు తీసుకొవాలని అన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకొని రావాలని, పాఠశాలలో చదువుకునే పిల్లలకు కనీస వసతులు కల్పించే విధంగా అందరం కలిసి కృషి చేయాలని అన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో మధ్యాహ్న భోజనం విషయంలో శుచి-శుభ్రత పాటిస్తూ నాణ్యమైన రుచికరమైన మధ్యాహ్నం భోజనాన్ని పిల్లలకు అందించే విధంగా మీ అందరి సహాయ సహకారాలు ఉండాలన్నారు.

# మానవత్వం చాటుకున్న అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల కేంద్రంలోని కానుకుర్తి గ్రామానికి చెందిన మ్యాతరి నర్సిములు ఇటీవల హైదరాబాద్ లో భవన నిర్మాణ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడి మరణించాడు.వారి కుటుంబం కటిక పేదరికంలో ఉండడంతో తమ వంతుగా కుటుంబానికి యభై ఒక్క వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి,మానవత్వాన్ని చాటుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ భవిష్యత్తులో పిల్లల చదువులకు, పోషణకు సహాయం చేయడానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలోఅంబేద్కర్ సంఘం నాయకులు ,సభ్యులు ,స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.



## సదరం క్యాంప్ కోసం ఆన్లైన్ దరఖాస్తులు

**నారాయణపేట మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశము మేరకు నారాయణపేట జిల్లా ఆస్పత్రిలో లో శారీరక వికలత్వం నిమిత్తం ప్రతి బుధవారం మరియు శుక్రవారం మరియు దృష్టి లోపం వినికిడి లోపం ప్రతి బుధవారం సదరం శిభిరాలు నిర్వహించడం జరుగుతుందని మెంటల్ రిటార్డేషన్, మానసిక అనారోగ్యం సంబంధించిన వ్యాధులకు ప్రతి మంగళవారం రోజున మహబూబ్ నగర్ లో ప్రభుత్వం ఆస్పత్రిలో సదరం శిబిరాలు వచ్చే నెల 3 నుండి 31 వరకు నిర్వహించడం జరుగుతుంది కావున దగ్గర ఉన్న మీ – సేవ సెంటర్ లో దరఖాస్తు చేసుకోవాలని ఇంతకు ముందే దరఖాస్తు చేసుకొన్న వారికి ఫోన్ కు మెసేజ్ వస్తుంది. రేనువల్ వారు అయితే 1 తేదిన రోజు ఉదయం మీ సేవ కేంద్రాలకు ఆధర్ కార్డు తో పాటు సదరం సర్టిఫికేట్ తీసుకొని స్లాట్ బుకింగ్ చేసుకొనగలరని తమరికి తేదీ రోజు సదరం క్యాంపు కు హాజరు కావలని డిఎంహెచ్ఓ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

### ఉమ్మడి జిల్లా సాహసంయోజక్ ఉపాధ్యక్షుడుగా వడ్ల శ్రావణ్

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ఉమ్మడి పాలమూరు జిల్లాలో శుక్రవారం జరిగిన నివాసి వర్గాలో జిల్లాస్థాయి బాధ్యతలను విడుదల చేయడం జరిగింది ఇది వరకు నారాయణపేట నగర ప్రముఖ (అధ్యక్షుడుగా) ఉన్న బాధ్యతను కలిగి ఉన్నారు. ఇక నుండి బజరంగ్ దళ్ ఉమ్మడి పాలమూరు జిల్లా సాహసం యోజక్ (ఉపాధ్యక్షుడు) గా కొనసాగిస్తూ జే వడ్ల శ్రావణ్ కుమార్ ని నియమించడం జరిగింది.



### తెలంగాణ శక్తీ పీఠం జోగులాంబ క్షేత్ర పవిత్రతను కాపాడదాం..!!

**కొత్తకోట శివానంద స్వామి**

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో కొలువైన ఏకైక శక్తిపీఠం జోగులాంబ క్షేత్రం. జోగులాంబ క్షేత్రం యొక్క ఓనత్యాన్ని దెబ్బతినేలా ఎవరు ప్రయత్నించిన కఠినమైన చర్యలు తీసుకోవాలని, అలాగే క్షేత్ర అభివృద్ధి కొరకు దేవస్థానం పాలకమండలి పూర్తి సహకారం అందించాలని తెలంగాణ రాష్ట్రంలోని ఏకైక శక్తిపీఠంగా విరాజిల్లుతున్న జోగులాంబ అమ్మవారి మహత్యాన్ని దేశం నలుమూలల చాటి చెప్పాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆవరణలో మీడియా ముఖంగా మాట్లాడటం జరిగింది.




# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి ఎంఈఓ రవీంద్రబాబు

**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వివిధ పాఠశాలలను తనిఖీ చేసిన మండల విద్యాశాఖ అధికారి రవీంద్రబాబు ఉప్పేర్, వామన్ పల్లి, ద్యాగదొడ్డి గ్రామాలలోని పాఠశాలను తనిఖీ చేశారు మధ్యాహ్న భోజనం విషయంలో నాణ్యత పాటించాలన్నారు. వంట ఏజెన్సీ మహిళలకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. రికార్డులను పరిశీలించారు వంటగది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తెలిపారు పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు.ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.



# రైతులకు చెల్లించాల్సిన రైతు భరోసా సొమ్ము ఎగ్గొట్టినందుకా రైతు పండుగా...?

**- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సోమ శేఖర్ గౌడ్, మండల అధ్యక్షులు శ్రీనివాసులు**



**కృష్ణ మేజర్ న్యూస్ :** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ఆరు గ్యారెంటీలు హామీలు అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి ఆదమరిచినందుకా.!, రుణమాఫీ పేరిట రైతులను మోసం చేసి,రైతు భరోసా సొమ్ము ఎగ్గొట్టినందుకా! కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పండుగ సంబురాలు చేసుకోవడం నిడ్డురమన్ని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, మండల అధ్యక్షులు శ్రీనివాసులు ఆరోపించారు. శనివారం ఓ ప్రకటనలో బీజేపీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలతో ప్రజలను నిండా మోసం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిందని రైతు పండుగ అంటు హడావిడి చేస్తూ సంబరాలు జరుపుకోవడం హాస్యాస్పదమన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో రైతులందరూ రెండు లక్షల బ్యాంకు రుణం తీసుకోండి కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ 9న అధికారంలోకి వస్తాం అదే రోజు మాఫీ చేస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన కనీసం 50 శాతం కూడా రైతుల బ్యాంక్ అప్పులు మాఫీ చేయకపోవడమే కాక రైతులకు ఇస్తున్న పెట్టుబడి సాయం కూడా ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఉత్సవాలు జరుపుకునే అర్హత ఏమాత్రం కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు. అర్హులైన లబ్ధిదారులకు రూ 500 కే గ్యాస్ సిలిండర్ అని గొప్పలు చెప్పి ప్రోసిడింగ్ పత్రాలు అందజేసిన కూడా ఇప్పటికీ వరకు 500 కు సిలిండర్ ఇవ్వకపోవడం ప్రజలను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. వృద్ధులకు పెన్షన్లు, మహిళలకు 2500 అమలు పరచకపోవడం, వరి ధాన్యం క్వింటాళ్ల కు రూ 500 బోనస్ అంటూ ఇప్పుడు కొత్త డ్రామా తెర లేపుతూ సన్న రకం వరికి మాత్రమే 500 బోనస్ అంటూ రైతులను నట్టేట కాంగ్రెస్ ప్రభుత్వం ముంచుతూ, మేకపోతు గంభీర్యం ప్రదర్శిస్తుందని మండిపడ్డారు. ఈ ప్రభుత్వ వైఖరిని ప్రజల్లో ఎండగొడతామన్నారు. పలు గ్యారెంటీలు హామీలకే పరిమితం చేసి అటకెక్కించి అర్హులైన రైతులకు రుణమాఫీ జమ చేయకుండా అన్నదాతలను గోస పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ఈ రైతు పండుగ సంబురాలతో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త డ్రామా తెరలేయపారని ఆరోపించారు. ఇచ్చిన ప్రతి హామీలు నెరవేర్చాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నల్లే నర్సప్ప,నారాయణ బట్, రాఘవేంద్ర, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల తిరుగుబాటు, బిఆర్ఎస్ పోరాటంతోనే లగచర్లలో విజయం..!!.

**- యస్. రాజేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు.**



**నారాయణపేట మేజర్ న్యూస్:** వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలంలోని లగచర్ల, రోటిబండ తండా, పులిచర్ల తండా, దుద్యాల, పోలేపల్లి, హకీమ్ పేట గ్రామాల్లోనీ మొత్తం 3వేల ఎకరాల్లో సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయాలనుకున్న ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా ఆయా గ్రామాల ప్రజలు, గిరిజనులు తిరుగుబాటు చేయడంతో పాటు బిఆర్ఎస్ పార్టీ గ్రామ స్థాయి కార్యకర్తల నుండి రాష్ట్ర స్థాయి నాయకుల వరకు ప్రతి ఒక్కరూ పోరాటాలు చేయడంతో పాటు, రైతుల తరఫున కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి జైలుకు వెళ్ళడంతో రోజు రోజుకు ఆందోళన మరింత ఉధృతం అవ్వున్న నేపథ్యం వల్లనే ప్రభుత్వం తప్పని సరి పరిస్థితిల్లో దిగి వచ్చి లగచర్ల లో భూముల సేకరణకు వెనక్కి తగ్గుతున్నట్లు ప్రకటించడం జరిగిందని నారాయణ పేట మాజీ శాసన సభ్యులు, బిఆర్ఎస్. పార్టీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు ఎస్.రాజేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఫార్మా రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం అక్కడ ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటు చేస్తామని చెబుతుందని, రైతులకు అన్యాయం కాకుండా, ప్రజలకు కలుషిత వాతావరణం కలుగకుండా మేలు జరుగుతుంది, నిరుద్యోగ యువతకు ఉపాధి కలుగుతుంది అంటే బిఆర్ఎస్ పార్టీ ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటుకు స్వాగతీస్తుందని వారు పేర్కొన్నారు. రైతుల తరఫున పోరాటం చేసి జైల్ లో ఉన్న వారి అందరినీ వెంటనే బేషరతుగా విడుదల చేయాలని, అమాయక ప్రజల పై పెట్టిన కేసులను కోట్టివేయాలని వారు డిమాండ్ చేశారు. అంతే కాక కాకుండా ఆరు గ్రామాల ప్రజాలను ఫార్మా పేరుతో ఏడాది కాలంగా నిద్ర హారాలు లేకుండా చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా స్వంత నియోజకవర్గ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

గులాబీ సైనికులకు కృతజ్ఞతలు... కేసీఆర్ చచ్చుడో...తెలంగాణ వచ్చుడో... అని సరిగ్గా 15 ఏళ్ల క్రితం పెద్ద సర్ కేసీఆర్ గారు చేపట్టిన దీక్ష దివస్ కు గుర్తుకు చేసుకుంటూ దీక్ష దివస్ ను స్ఫూర్తిగా తీసుకోవాలనే ఉద్దేశ్యంతో శుక్రవారం నారాయణ పేట జిల్లా కేంద్రంలో చేపట్టిన జిల్లా స్థాయి కార్యక్రమానికి జిల్లాలోని 13 మండలాల నుంచి వేలాది సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గులాబీ సైనికులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా పెద్ద ఎత్తున నిర్వహించిన బైక్ ర్యాలీ కారణంగా ట్రాఫిక్ సమస్య ఏర్పడినా, ఎంతో ఓర్పుతో సహకరించిన పట్టణ ప్రజానీకానికి కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# మాదిరి ఎన్నికలు నిర్వహించిన శ్రీ ప్రతిభ విద్యానికేతన్ పాఠశాల



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శ్రీపతిభ విద్యానికేతన్ పాఠశాలలో శనివారం మాదిరి ఎన్నికలు నిర్వహించరు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మహేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నికల నిర్వహణ ఏ విధంగా నిర్వహిస్తారో తెలియజేస్తూ మరియు 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువకులు ఓటర్లు నమోదు చేయించుకుని ప్రతి ఒక్కరు ఎలక్షన్ లో భాగస్వాములు కావాలని తమ ఇండ్లలో ఉన్న వారిని ఓటర్లుగా నమోదు చేయించడమే కాక రాబోయే ఎన్నికలలో ఓటు వేసే లా విద్యార్థులను కోరారు అనంతరం పాఠశాలలో జనరల్ ఎలక్షన్ మాదిరి ఓటింగ్ చేయించడం జరిగింది పెద్ద ఎత్తున ఎన్నికలలో పాల్గొని ఓటర్ల చైతన్యాన్ని నింపారు దాదాపుగా 6 మంది పోటీలలో పాల్గొనగా వేదాంత్ గెలుపొందడం జరిగింది. విద్యార్థులకు ఎన్నికల నిర్వహణ బాధ్యతల పేరుతో విద్యార్థులను ఎన్నికలలో భాగస్వాములను చేసి తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకునేలా విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు ఈ ఎన్నికల నిర్వహణ విద్యార్థులు నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం నరసింహులు, ఏసు, వన్నెష్, సురేష్, హనుమంతు, స్వర్ణలత, లక్ష్మి ,సంధ్య ,భారతి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లెప్రసి సర్వేల డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిఎంహెచ్ఓ కు వినతి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** గత రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న లెప్రసి సర్వే డబ్బులు, 2024 పల్స్ పోలియో డబ్బులు నేటి వరకు ఇవ్వలేదని వాటిని వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి వెంకట్రామిరెడ్డి బాల్ రామ్, తెలంగాణ ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షులు బాలమణి డిమాండ్ చేశారు. వారు ఈ విషయమై డిఎంహెచ్ఓ కార్యాలయంలో శనివారం రోజు వినతి పత్రం అందజేశారు. గత సర్వేల డబ్బులు చెల్లించిన తర్వాతనే డిసెంబర్ 2 నుండి చెపెట్టె లెప్రసీ సర్వేను ప్రారంభించాలని కోరారు. అశలకు ఇచ్చే వారితోషకమే అరకొరగా ఉండగా ఆ సర్వే ఈ సర్వే అంటూ సర్వేల పేరుతొ ఆశలతో వెట్టిచాకిరి చేయించుకోవడం తగదని అన్నారు.కమిషనర్ కార్యాలయంలో అదితే బడ్జెట్ ముందే పంపాము అంటున్నారు .జిల్లాలో బడ్జెట్ రాలేదు అంటున్నారు. మొత్తానికి ఆశాలకు వైద్యాధికారులు రిక్త హస్తం చూపిస్తున్నారు అని అన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆశ యూనియన్ నాయకులు రాధిక, సవేరా బేగం, సంగీత, రాణి వి రాధిక ,అనురాధ, శాంతి, నిర్మల జయమ్మ సుజాత తదితరులు ఉన్నారు.

# ఏమి ఉద్ధరించారని రైతు పండుగ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రైతు సమస్యలు పరిష్కరించకుండా హామీలు నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏమి ఉద్ధరించారాని రైతు పండుగ జరుపకుంటున్నారని బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో ప్రశ్నించారు.ఉత్సవాలు జరుపుకునే అర్హత ఏమాత్రం లేదని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయిన రైతు సంబరాలు అని హాడవిడి చేయడం విడ్డురంగా ఉందని విమర్శించారు.ఎన్నికల ప్రచారం లో రైతులకు రెండు లక్షల రుణమాఫి తడిసెంబర్ 9 న అధికారం లోకి వస్తాం అదే రోజు మాఫీ చేస్తామని మాయ మాటలు చెప్పి అధికార%శీ% లోకి వచ్చి ఏడాది కావస్తున్నా 50 శాంత కూడా రైతుల బ్యాంక్ అప్పులు మాఫీ చేయలేదన్నారు. రైతులకు ఇస్తున్న పెట్టుబడి సాయం రైతు బందు ఇవ్వలేదనీ.వరికీ బోనస్ 500 రూపాయలు అని చెప్పి ఇప్పుడేమో సన్నాలకు మాత్రమే అనడం, రైతులను మోసం చేయడమేనని అన్నారు. అంతే కాదు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయక పొగ ఈ ప్రభుత్వం మేక పోతు గంభీర్యం ప్రదర్శిస్తున్నదని అన్నారు. ఈ ప్రభుత్వ వైఖరిని ప్రజల్లో ఎండగడ తామని ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

## డిసిసి అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ సోదరుడు అకాల మృతి...

### మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి న ఎమ్మెల్యే తూ డి మేఘా రెడ్డి..



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ గారి సోదరుడు మురళి ఇటీవల మృతి చెందాడు ఈ విషాద సంఘటనను తెలుసుకున్న ఎమ్మెల్యే తూడీ మేఘా రెడ్డి శనివారం శ్రీరంగాపురం మండల కేంద్రంలోని మృతుని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మురళి మృతికి గల కారణాలను ఆయన అడిగి తెలుసుకున్నారు ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు పండుగ సభకు భారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు



**చారకొండ: మేజర్ న్యూస్ :** భుత్పూర్ మండలంలోని ఆమిస్తాపూర్లో జరిగిన రైతు పండుగ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు, రైతలు, అధికారులు, శనివారం ప్రత్యేక బస్సుల్లో తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యకుడు జమ్మికింది. బాల్రాంగౌడ్, డీసీసీ ఉపాధ్యక్షుడు జూపల్లి వెంకటయ్యయాదవ్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరక్టర్ ముస్తఫాముజ్జుబాయ్ , మాజీ సర్పంచ్ ఆంగోత్ నరేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు పానుగంటి అంజయ్య, నాగేందర్, గ్యార లక్మణ్, కేశమోని శంకర్ గౌడ్, గుండె శివ గౌడ్, సందీప్ రెడ్డి, శ్రీను. గోరెటి శివ, జైపాల్, సహాదేవ్, మహిళా సంఘం సభ్యులు, రైతులున్నారు.

## పకడ్బందీగా సమగ్ర సర్వే డేటా ఎంట్రీ



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా నవంబర్ 9 వ తేదీ నుంచి చేపట్టిన ఇంటింటి సమగ్ర కులగణన సర్వే పూర్తి డేటాను ఆన్లైన్లో నమోదు చేస్తున్నట్లు ఎంపీఓ విజయలక్ష్మి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సరిపడ ఆపరేటర్ల సహాయంతో సర్వే కు సంబంధించిన పూర్తి వివరాలను అధికారుల పర్యవేక్షణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి కుటుంబ వివరాలను డేటా ఎంట్రీ లో క్షుణ్ణంగా,పకడ్బందీగా నమోదు చేయిస్తున్నట్లు పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా 100 శాతం సర్వే పూర్తయిందని, 7 వేల మూడు వందల యాబై దరఖాస్తులకు గాను 3 వేల నాలుగు వందల దరఖాస్తులు కంప్యూటరీకరణ చేశామని ,మిగతా దరఖాస్తులు ఆన్లైన్లో ఎంట్రీ కొనసాగుతుందన్ని ఎంపీఓ తెలిపారు.

## రైతు పండుగలో ఆకట్టుకున్న పాలమూరు జెనెటిక్స్ స్టాల్లు

### - వివిధ జాతుల పశువులను ఆసక్తిగా తిలకించిన ప్రజలు



**పాలమూరు మేజర్ న్యూస్:** ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా శనివారం మహబూబ్నగర్ జిల్లాలోని అమిస్తాపూర్ వద్ద జరిగిన రైతు పండుగలో పాలమూరు జెనెటిక్స్ సర్వీసెస్ వారు ఏర్పాటు చేసిన స్టాళ్లు ఎంతో ఆకట్టుకున్నాయి. ఆ సంస్థ డైరెక్టర్ కే.కృష్ణారెడ్డి, ఎండి వెంకట్ రెడ్డి, డైరెక్ట్ రాంరెడ్డి నిర్వాహకుల ఆధ్వర్యంలో వివిధ జాతుల పశువులను స్టాళ్లలో ఏర్పాటు చేశారు. గిర్,సాహివాల్,కంక్రీస్, డియోని, ఒంగోలు, పుంగనూరు, ముర్ర,జాఫ్రా బాది వంటి ప్రముఖ స్వదేశీ జాతులు, క్రాస్ బ్రీడ్ ఆవులు, గేదేలను సభకు వచ్చిన రైతులు ప్రజలు ఆసక్తిగా తిలకించారు. భూత్పూర్ మండలం మద్దిగట్ల గ్రామంలో పాలమూరు జెనెటిక్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఫారం ఏర్పాటు చేశామని నిర్వాహకులు రైతులకు తెలిపారు. పశుసంపదను పెంచుకోవడంలో సవాల్ గా మారిన నేటి రోజుల్లో పశు ఫారం లో పశు పోషణ, పశు సంపద, ఆదాయం పెరుగుదలకుఉన్న అవకాశాలు,మెలకువలను రైతులకు వివరించారు. పొట్టి జాతి పశువుల నుంచి పొడవైన కొమ్ములు కలిగిన పశువులను స్టాల్లో ఏర్పాటు చేయడం పట్ల పశు పోషణ పట్ల ఆసక్తి కలిగిన రైతులతో పాటు సభకు ప్రజలు నిర్వాహకులను, పాలమూరు జెనెటిక్ సర్వీసెస్ సంస్థ ప్రతినిధులను అభినందించారు.

## నేడు మండల స్థాయి ఉపన్యాస, వ్యాసరచన పోటీలు



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు 8 నుండి 10వ తరగతి విద్యార్థులకు ప్రజా పాలన విజయోత్సవాలు లో భాగంగా డిసెంబర్ 1, 2024 ఉదయం 10 గంటలకు మండల కేంద్రలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజాపూర్ నందు మండల స్థాయి ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి సుధాకర్ తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు లేదా ఒక ఉపాధ్యాయుడు బాధ్యత తీసుకొని విద్యార్థిని విద్యార్థులు ఇట్టి పోటీలలో పాల్గొనే విధంగా చూడాలన్నారు. మండలం నుండి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఇవ్వబడును. మండల స్థాయిలో ఎంపికైన ముగ్గురికి, సోమవారం జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

# సదర్ సయ్యాట సభ విజయోత్సవ ధన్యవాదాలు.!!



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** సదర నిర్వహణ కమిటీ సమీక్షా సమావేశం- 25వ తేదీ నాటి ""సదర్ సయ్యాట సభ"" ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపిన అఖిలభారత యాదవ సంఘం సభ కమిటీ అధ్యక్షులు కాంట్రాక్టర్ బాలప్ప యాదవ్ ఈరోజు ఉదయం 11 గంటల నుండి ఒకటి గంటల వరకు ""సత్య యాదవ్ గెస్ట్ హౌస్"" లో సదరి నిర్వహణ కమిటీ యొక్క అధ్యక్షులు కాంట్రాక్టర్ బాలప్ప యాదవ్ అధ్యక్షతన సదర్ నిర్వహణ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కన్వీనర్ రఘువీర్ యాదవ్ తో పాటు కోశాధికారి గోపాల్ యాదవ్ ఉపకోషాధికారి చెన్నప్ప యాదవ్ కో కన్వీనర్లు తిరుపతి యాదవ్ గొల్ల కృష్ణయ్య యాదవ్ జి చిన్నయ్య యాదవ్ జైంట్ కన్వీనర్లు రాజేష్ యాదవ్ చెన్నకేశవులు యాదవ్ మీడియా ఇన్చార్జులు భాస్కర్ యాదవ్ ఊషప్ప యాదవ్ లతో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు శాసమొల్ల బాలప్ప యాదవ్, పెంటప్ప యాదవ్ జిల్లా యాదవ ఉద్యోగుల సంఘం కన్వీనర్ వెంకటేష్ యాదవ్, యువ యాదవ నాయకులు వై కురుమూర్తి యాదవ్ వెంకటేష్ మేస్త్రి యాదవ్ కృష్ణ మేస్త్రి యాదవ్ తదితరులు పాల్గొని సదర నిర్వహణ సమీక్ష సమావేశాన్ని జయప్రదం చేశారు. ఈ సందర్భంగా సదర నిర్వహణ కమిటీ గౌరవాధ్యక్షులు కాంట్రాక్టర్ బాలప్ప యాదవ్ మరియు కన్వీనర్ రఘువీర్ యాదవ్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా జిల్లా కేంద్రంలో మొట్టమొదటి సారిగా నిర్వహించిన సమావేశానికి సబ్ అధ్యక్షత వహించిన స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి చిట్టెంపర్నికమ్మ గారితో పాటు, మొట్టమొదటి విరాళాన్ని ప్రకటించి ప్రోత్సహించిన శివకుమార్ రెడ్డి, అడిగిన వెంటనే సభకు విశిష్ట అతిథులుగా ముఖ్య అతిథులుగా ప్రత్యేక అతిధులుగా విచ్చేసిన అతిరథ మహారదులు శ్రీ నాగురావ్ నామాజీ, మున్సిపల్ చైర్మన్ గంది అనసూయ వైస్ చైర్మన్ హరి నారాయణ భక్తుడు, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి భీష్మ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి యాదవ మహాసభ నాయకులు జాతీయ కార్యదర్శి రమేష్ యాదవ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట నరసయ్య యాదవ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎడ్ల హరిబాబు యాదవ్ రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ యాదవ్ రాష్ట్ర యాదవ మహాసభ నాయకులు దారముని శ్రీనివాస్ యాదవ్ సదర్ స్పెషలిస్ట్ లడ్డు యాదవ్ మరియు వారి బృందం, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని అధికార బృందం, మరి మా కార్యక్రమాన్ని ప్రజల్లోకి ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా తరపున గత 15 రోజులుగా ప్రచారాన్ని కల్పించి సహకరించిన పాత్రికేయ బృందానికి ప్రత్యేక ధన్యవాదములు. మరొక్కసారి సదర్ ఉత్సవములు కుల మతాలకతీతంగా హాజరై ఆనందించిన ప్రజలకు హిందూ బంధువులకు యాదవ సోదరులకు ప్రత్యేకధన్యవాదములు. శ్రీకృష్ణ దున్న రాజులతో సహా పాల్గొన్న మరో ఐదు చిన్న దున్నరాదులకు వారి సొంతదారులకు, విద్యుత్తు ధ్వని వీడియో మరియు రక్షక సౌకర్యాలను కల్పించిన ప్రతి ఒక్కరికి కూడా పేరుపేరునా సదర్ నిర్వహణ కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

# రైతు పండగకు బయలుదేరిన ఐ ఎన్ టి యు సి నాయకులు.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు పండగ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో రైతు పండుగ కార్యక్రమానికి శనివారం సీఎం రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా అచ్చంపేట నుండి ఐ ఎన్ టి యు సి నాయకులు పెద్ద ఎత్తున బయలుదేరారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట పురపాలక చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కటకం రఘురాం, వార్డు కౌన్సిలర్ శ్రీనివాసులు, యాదయ్య,ఐ ఎన్ టి సి తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ, మద్దిమడుగు మాజీ అధ్యక్షులు డాక్టర్ విష్ణుమూర్తి, పాలమూరు మండలం ఐ ఎన్ టి సి అధ్యక్షుడు చందు నాయక్,అచ్చంపేట మండల ఉపాధ్యక్షులు మౌలానా, నాయకులు డాక్టర్ అలీ, బయలుదేరారు. రైతు సంక్షేమం కొరకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి ఏ ప్రభుత్వం ఇవ్వలేనటువంటి సంక్షేమ పథకాలు తెచ్చుకుంటూ శనివారం రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా వడ్ల కొనుగోలు ప్రత్యేక ఏర్పాటు చేసి బోనస్గా 500 ఇచ్చుకుంటూ రైతులకు అండగా నిలిచిన పార్టీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి మీ రైతు పండుగకు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు అచ్చంపేట నుండి పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు గురుకుల విద్యార్థులు ఎంపిక

**లింగాల, మేజర్ న్యూస్:** మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాల మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులు ప్రణయ్, శివ లు వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనభకనబర్చుతూ 68వ ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ బాలస్వామి, ఫిజికల్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు. నవంబర్ 29న నారాయణపేట జిల్లాలోని కోస్గి మండలంలో జరిగిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్- 19 బాలుర విభాగం వాలీబాల్ పోటీల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు వెల్లడించారు. మెరుగైన రీతులో ప్రతిభ కనబరుచుతూ జిల్లా జట్టులో ప్రాతినిధ్యం వహిస్తూ రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రణయ్, శివలు ఆడనుండడం స్ఫూర్తిదాయకమని ప్రిన్సిపాల్ బాలస్వామి, ఫిజికల్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, పిఈటి నారాయణ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# నేషనల్ అచ్చివమెంట్ సర్వే సమర్థవంతంగా నిర్వహించాలి



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** డిసెంబర్ 4 న నాగర్ కర్నూల్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో (83) నిర్వహించనున్న నేష నల్ అచీవ్మెంట్ సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని ఇన్చార్జి డీఈఓ పి రాజశేఖర్ రావు కోరారు. శనివారం నాగర్ కర్నూల్ లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయిలో ఎంపిక చేసిన 138 ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లకు ఒకరోజు శిక్షణ ఇచ్చారు. అందులో ఇన్చార్జి డీఈఓ పాల్గొని మాట్లా డుతూ.. విద్యాప్రమాణాలు తెలుసుకునేం దుకు కేంద్ర ప్రభుత్వం 3, 6, 9 తరగతుల విద్యార్థులకు ఈ సర్వే నిర్వహిస్తుందని తెలిపా రు. బీఈడీ విద్యార్థులు తప్పని సరిగా పరీక్ష డిసెంబర్ 4న ఉదయమే ప్రార్థన సమయానికి పాఠశాల కు వెళ్లి 3, 6, 9 తరగతి విద్యార్థులకు ఉదయం 10.30 కు స్టార్ట్ చెసి పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.శిక్షణలో జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఎమ్ డి శర్పొద్దీన్, డిస్ట్రిక్ట్ నొడల్ ఆఫీసర్ డీ కురుమయ్య ,నవోదయ ప్రిన్సిపాల్ భాస్కర్,డిస్ట్రిక్ట్ మాస్టర్ ట్రైనర్స్ శోభారాణి ,శ్రీనివాసులు మరియు వివిధ బీఈడీ కళాశాల విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.

# వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాఠశాలల బంద్




**అమరచింత, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ ఘటనలపై శనివారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అమరచింత మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను బంద్ నిర్వహించారు. అమరచింత మునిసిపాలిటీలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల, బాలికల పాఠశాల, డిఎంఆర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లను, ప్రైవేటు విద్యాసంస్థలను పిడిసియు, ఎస్ఎఫ్ఐ, ఏ ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాఠశాలల బందును నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిసియు జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాఘవలు నారాయణపేట జిల్లా మాగనూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 44 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయితే కూడా అధికారులు ఏమాత్రం స్పందించకపోవడం విచారకరమని ఆందోళన చెందారు. పాఠశాలల్లో నాణ్యమైన భోజనాలను విద్యార్థులకు అందించాలని, క్షేత్రస్థాయిలో డి ఈ ఓ, ఎంఈఓ తదితర అధికారులు పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు సరఫరా చేసే భోజనాలను పరిశీలించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు, ఎస్ఎఫ్ఐ నాయకులు సంజయ్, గణేష్, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి..



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని కోర్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న న్యాయసే వాధికార సంస్థ కల్పిస్తున్న ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం.ఆర్. సునిత, కార్యదర్శి వి.రజని జిల్లా ప్రజలకు సూచించారు. శనివారం కోర్టు ప్రాంగణంలో ప్యానల్ న్యాయవాదులు పారాలీగల్ వాలంటీర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల స్నేహపూర్వక న్యాయ సేవల విభాగాలను జిల్లాలో విస్తృతంగా ఏర్పాటుచేసి పిల్లలకు చట్టాల పట్ల అవగాహన కల్పించేందుకు లోక్ ఆదాలత్ సంస్థ ప్రతేక చర్యలు చేపట్టిందన్నారు. గ్రామాలలో పారాలీగల్ వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసి వీటి ద్వారా అర్హులైన ప్రజలకు ఉచిత న్యాయ సేవలు అందించేందుకు శ్రీకారం చుట్టాము అన్నారు. పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపులు నివారణకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి ప్రజలలో అవగాహన కల్పించి లైంగిక వేధింపులను దూరం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు బి. శ్రీలత వై. జానకి డిఫెన్స్ కౌన్సిల్ జి. ఉత్తరయ్య న్యాయవాదులు కే.మోహన్ కుమార్, దేగల కృష్ణయ్య, కళ్యాణి, రాజు, కరుణాకర్ పారాలీగల్ వాలంటీర్స్ ఎం.డి. మహ్మద్, కావలి అరుణ కోర్టు సిబ్బంది, లోక్ అదాలత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# జాతీయ విద్యా విధానం ఆధారంగా భారతీయ మూలాలు చేర్చి భారతీయ శిక్షా బోర్డు ఏర్పాటు



వికారాబాద్, మేజర్‌న్యూస్ (నవంబర్ 30)ః భారత రాజ్యాంగం జాతీయ విద్యా విధానం ఆధారంగా భారతీయ మూలాలు చేర్చి భారతీయ శిక్షా బోర్డు ఆవిర్భవించిందని జిల్లా ఇంచార్జ్ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం వికారాబాద్ పట్టణంలోని రత్నారెడ్డి గార్డెన్‌లో సి.పి రెడ్డితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశంలోని ప్రసిద్ధ ఐఐటి ప్రొఫెసర్లు సుమారు 1800 మంది 3000 200 మంది పీజీ టీచర్లచే శిశు తరగతి నుండి ఎనిమిదవ తరగతి వరకు పాఠ్య పుస్తకాల నిర్మాణం చేయడం జరిగిందన్నారు. పతంజలి యోగ పీఠం హరిద్వార్ స్వామి రాందేవ్ బాబా నేతృత్వంలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ భారతీయ శిక్ష బోర్డుకు శ్రీ ఎంపీ సింగు విశ్రాంత ఐఏఎస్ అధికారి కార్య అధ్యక్షులుగా ఈ బోర్డును నిర్వహిస్తున్నారు. శిశు తరగతి నుంచి 12వ తరగతి వరకు ఈ బోర్డుకు ఏ పాఠశాల అయినా అనుబంధం కావచ్చు అని తెలిపారు. భారతీయ మూలాలు గల విద్యను అందిస్తున్న ఏ పాఠశాల అయినా భారతదేశంలోనిది విదేశాలలో నడుస్తున్న పాఠశాలలైన ఈ బోర్డుకు అనుసంధానం కావచ్చు అని తెలిపారు. ఇప్పుడు రాష్ట్రంలో దేశంలో నడుస్తున్న అన్ని బోర్డు లాగానే ఈ బోర్డు ద్వారా ఇస్తున్న ప్రమాణం పత్రము, సర్టిఫికెట్, అన్ని విద్యసంస్థలలో ప్రవేశమునకు చెల్లుబాటు అగును అని తెలిపారు.

## పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ జరగకుండా చర్యలు తీసుకోవాలి



కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 30): పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సి.అనిల్ అన్నారు. శనివారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ బంద్ పిలుపు మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రాష్ట్రంలో ఇటీవల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్‌తో ఆసుపత్రుల పాలయ్యారన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు సక్రమంగా వేతనాలు అందించకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేద న్నారు. మధ్యాహ్న భోజనానికి ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తే ఇలాంటి సంఘటనలు జరగవన్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభు త్వం మధ్యాహ్న భోజనానికి అధిక నిధులు కేటాయించి నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నాగేశ్, మహేశ్, రాకేశ్, శివ, భాను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొనిజేటి రోశయ్య 3వ వర్ధంతి

● నివాళులు అర్పించిన భీమిడి జైపాల్ రెడ్డి



షామీర్‌పేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 30)ః ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొనిజేటి రోశయ్య 3వ వర్ధంతి సందర్భంగా శనివారం తూముకుంట మున్సిపాలిటీలో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వజ్జల శేశాంత్, ఎలకుర్తి భానుచందర్ తదితరులు పాల్గొన్నారు. రోశయ్య స్మరణార్థం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కొణిజేటి రోశయ్య ఆర్థిక మంత్రిగా రాష్ట్ర బడ్జెట్ ప్రవే శపెట్టడంలో రికార్డు సృష్టించారు. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా, తమిళనాడు గవర్నర్‌గా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయంగా నిలిచాయి.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

● విద్యార్థులతో కలిసి భోజనం చేసిన అధికారులు



విద్యార్థులో కలిసి బోజనం చేస్తున్న అధికారులు

తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 30)ః ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అందించే మధ్యాహ్నం భోజనంలో ఏ మాత్రం నాణ్యత లోపించినా ఉపేక్షించేది లేదని తాండూర్ తాహసిల్దార్ తారాసింగ్ హెచ్చరించారు. శనివారం తాండూరు మండలం మల్కాపూర్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించిన తాసిల్దార్ తారా సింగ్, ఎంపీడీవో విశ్వ ప్రసాద్, కరణ్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డిలు విద్యార్థులతో కలసి మధ్యాహ్నం భోజనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అందించే మధ్యాహ్నం భోజనంను విద్యా శాఖ సూచించిన విదంగా మెనూ ప్రకారం అందించాలని సూచించారు. అదేవిధంగా కూరగాయలు, పప్పు,అన్నం సిద్ధం చేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నాసిరకంగా భోజనం తయారు చేయడంతోనే ఫుడ్ పాయిజన్‌కు దారి తీస్తుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయులు అధికారులు పాల్గొన్నారు.

## కులమతాలకు అతీతంగా సోదరా భావంతో మెలగాలి

● కరన్ కోట్ ఎస్ఐ విఠల్ రెడ్డి



తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 30)ః గ్రామాలలో అందరూ కుల మతాలకు అతీతంగా సోదర భావంతో, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తాసిల్దార్ తారా సింగ్,కరన్ కోట్ ఎస్ఐ విట్టల్ రెడ్డి, పేర్కొన్నారు. శనివారం తాండూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో రెవెన్యూ,పోలీస్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో పాటు, ప్రజా ప్రతినిధులు వివిధ శాఖల అధికారుల సమక్షంలో ప్రశాంతంగా పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. గ్రామములో అందరూ కులామతాలకు అతీతంగా సోదర భావంతో మెలగాలని సూచించారు. కులం నాదో కులం అంటూ అసమానతలు పెట్టుకోకూడదని చెప్పారు. ఎవరైనా కూడ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే తగిని చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వప్రసాద్,సాంఘిక సంక్షేమ శాఖ ఎస్సీ బాలుర వసతి గృహం వార్డెన్ గోవింద్, మాజీ సర్పంచ్ విజయలక్ష్మి, మాజీ ఎంపిటిసి రఘునందన్ రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సర్వే డేటా ఎంట్రీలో వేగం పెంచాలి

● జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్



డేటా ఎంట్రీ విధానాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ సుధీర్

వికారాబాద్‌జిల్లా ప్రతినిది, మేజర్‌న్యూస్ (నవ ంబర్ 30)ః సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ సూచించారు. శుక్రవారం పెద్దెముల్ ఎంపీడీవో కార్యాలయంను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి డేటా ఎంట్రీ ప్రక్రియను తనిఖీ గావించారు. డేటా ఎంట్రీలో కుటుంబ వివరాల్లో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని ఆపరేటర్లకు సూచించారు. ఈ సందర్భంగా జనగాం మండల ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి మెనూ ప్రకారం భోజనం అందిస్తున్న విషయం అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించి ఉపాధ్యాయుల గైర్హాజరుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. గిర్మాపూర్, జనగాం లలో చేపట్టిన రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. అదనపు కలెక్టర్ తో పాటు ఎంపీడీవో జర్నప్ప పాల్గొన్నారు.

## సర్వే డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు దొర్లకూడదు

● జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్



ఆపరేటర్లతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సుధీర్

వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్‌న్యూస్ (నవంబర్ 30)ః సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీని వేగవంతంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ సూచించారు. శుక్రవారం తాండూర్ ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి డేటా ఎంట్రీ ప్రక్రియను తనిఖీ గావించారు. డేటా ఎంట్రీలో కుటుంబ వివరాల్లో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని ఆపరేటర్లకు సూచించారు. ఈ సందర్భంగా తాండూర్‌లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు పనులు అదేవిధంగా పనులను ఆయన పరిశీలించారు. అదనపు కలెక్టర్ తో పాటు ఎంపీడీవో విశ్వ ప్రసాద్, మున్సిపల్ చైర్పర్సన్ స్వప్న పరిమల్, కమిషనర్ విక్రమ్ సింహా, ఆర్ అండ్ బి ఏఈ శ్రవణ్ పాల్గొన్నారు.

## మూడు చింతలపల్లి పోచమ్మ దేవాలయంలో 41 రోజుల దీక్ష మాల ముగింపు వేడుకలు



సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న స్వాములు

శామీర్ పేట, మేజర్ న్యూస్ (నవంబర్ 30)ః :మూడు చింతలపల్లి మండల కేంద్రంలోని పోచమ్మ దేవాలయం వద్ద 41 రోజుల దీక్ష మాల ధరించిన 30 మంది అయ్యప్ప స్వాములు శనివారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సన్నిధానం స్వాములు సుదర్శన్ గురు స్వామి నేతృత్వంలో 18వ మహా పడిపూజను ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో సన్నిధానం స్వాములు పాల్గొని విజయవంతం చేయగా, సుదర్శన్ స్వామి పూజ విజయానికి సహకరించిన స్వాములను ఘనంగా సన్మానించారు. భక్తుల సందోహం మధ్య ఆధ్యాత్మికతతో కూడిన ఈ కార్యక్రమం ముగిసింది.

సూర్య
www.suryaa.com
ఆదివారం
01 డిసెంబర్ 2024

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి.

## మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ తెలిపారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను కమిషనర్ సందర్శించారు, ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న వసతులపై ఆరా తీశారు, బాత్రూములను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పలు సూచనలు చేశారు, విద్యార్థుల ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చేయరాదని సూచించారు, ఆహార నిలువలు ఉన్న స్టోర్ రూమ్లను పరిశీలించారు, విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా మంచి నాణ్యమైన ఆహారం అందించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు, అనంతరం విద్యార్థులతో కలిసి కమిషనర్ భోజనం చేశారు, ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివ, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ప్రిన్సిపల్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సాయం అందజేత.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణానికి చెందిన నార్లకంటి శేఖర్ ఇటీవల మృతిచెందారు. శనివారం విషయం తెలుసుకున్న మిత్ర ఫౌండేషన్ సభ్యులు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు, అనంతరం మృతుని భార్యకు 5వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు, ఈ కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు నాగరాజు గౌడ్, మాజీ అధ్యక్షులు కుడుముల చంద్రకాంత్ రెడ్డి, సభ్యులు తదితరులు ఉన్నారు.

## సమగ్ర శిక్ష కాంటాక్ట్ ఉద్యోగుల నిరసన..



**వెల్దండ. మేజర్ న్యూస్ :** సమగ్ర శిక్ష కాంటాక్ట్ ఉద్యోగుల ను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ శనివారం సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనం వద్ద మండల ఎస్ ఎస్ ఏ . ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అప్పటి ప్రతిపక్ష హోదాలో ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి నేటి వరకు చెయ్యలేదని. వారు అన్నారు. ప్రతిపక్ష హోదాలో ఉన్న అప్పుడు ఇచ్చిన హామీలు నెరవేరలేదని ఇప్పటికైనా స్పందించాలని లేనిపక్షంలో 15 రోజుల్లోగా న్యాయం జరగకపోతే సమ్మెకు వెళ్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఏ ఉద్యోగులు బాలయ్య. ఆంజనేయులు. పెంటయ్య. చంద్రశేఖర్. రమ. కేజీబీవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోపాలమిత్ర పరిధిలో మాధవనిపల్లి గ్రామంలో పశు వులకు ఉచిత గర్భకోశ చికిత్స శిబిరము



**అమ్రాబాద్ మండలం మేజర్ న్యూస్ :** ఈరోజు అనగా శనివారం 30 నవంబర్ 2024 రోజున నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం మాధవానిపల్లి గ్రామములో గోపాలమిత్ర పరిధిలోని మాధవానిపల్లి గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ రాజు మరియు డాక్టర్ పల్లవి డాక్టర్ అనిల్ సిబ్బంది జానకి రాములు.ఓ స్ జనార్ధన్ వెంకటేశ్వర్లు గోపాలమిత్రులు నాసరయ్య జనార్ధన్ దశరథం మరియు వెంకటయ్య మరియు సూపర్వైజర్ మురళీధర్ రెడ్డి గ్రామ పెద్దలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఉమామహేశ్వర దేవస్థానానికి భారీ విరాళం అందించిన అచ్చంపేట రెడ్డి సేవా సంఘం.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలో గల శ్రీశైల ఉత్తరముఖ ద్వారమైన శ్రీ ఉమామహేశ్వర పుణ్యక్షేత్రానికి అచ్చంపేట రెడ్డి సేవా సంఘం నేతలు 25 లక్షల భారీ విరాళాన్ని ఆలయ చైర్మన్ బీర మాధవరెడ్డికి చెక్ ను రెడ్డి సేవా సంఘం అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి, సంఘం అందజేశారు. ఈ సందర్భంగా రెడ్డి సేవా సంఘం అధ్యక్షులు రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ క్రి.శే. శ్రీ మర్యాద గోపాలరెడ్డి శ్రీ ఉమామహేశ్వర క్షేత్రం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, వారి స్ఫూర్తితో రెడ్డి సంఘం తరుపున ఆలయ అభివృద్ధికి తమవంతు పాత్ర పోషించి శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం ఆధ్వర్యంలో చేపట్టే ప్రతి కార్యక్రమంలో రెడ్డి సేవా సంఘం భాగస్వామ్యం వుంటుంది అని రెడ్డి సేవా సంఘం అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి తెలియచేశారు.శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో శ్రీ ఉమామహేశ్వర చైర్మన్ బీరం మాధవరెడ్డి ఆధ్వర్యంలో శ్రీ ఉమామహేశ్వర స్వామి సన్నిధిలో రెడ్డి సేవ సంఘం నాయకులు ప్రత్యేక పూజలు హోమం చేసి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధి కోసం భారీ విరాళం అందించడం జరిగిందన్నారు ,రెడ్డి సంఘం నాయకులకు సన్మానం చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు,వారికి శ్రీ ఉమామహేశ్వర స్వామి అనుగ్రహం ఎల్ల వేళలా వుండాలని,వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆశీర్వాదం ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సేవా సంఘం నాయకులు. శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన మాజీ చైర్మన్ రామకృష్ణ రెడ్డి డా. గోవర్ధన్ రెడ్డి ,ఆడపాల గోపాల్ రెడ్డి,నరేందర్ రెడ్డి ,కృష్ణారెడ్డి,తిరుపతి రెడ్డి ,జైపాల్ రెడ్డి,మహిపాల్ రెడ్డి, బాల్ రెడ్డి,వెంకట్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, అడ్వకేట్ చంద్రా రెడ్డి, రెడ్డి సేవా సంఘం నాయకులు ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** విధుల్లో చేరిన నాటి నుంచి అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రావు పదవీ విరమణ సందర్భంగా శనివారం నాగర్ కర్నూల్ పట్టణంలోని వేలమ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లా మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ అధికారిగా శ్రీధర్ రావు తనకు కేటాయించిన విధుల పట్ల నిబద్ధతో పనిచేశారని, అధికారులు, డిఈలు,ఎఈలు సిబ్బందితో స్నేహభావంగా ఉంటూ క్రమ శిక్షణతో విధులు నిర్వహించేలా పర్యవేక్షించారన్నారు. జిల్లాలో ప్రభుత్వం విధించిన విధి విధానాల ప్రకారం మిషన్ భగీరథ ద్వారా జిల్లాలో ఇంటింటికి సరఫరా చేసే తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు, పరిష్కరిస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలందించరని కలెక్టర్ తెలిపారు. ఎప్పుడు పిలిచిన వెంటనే స్పందిస్తూ జిల్లాలో మిషన్ భగీరథ ద్వారా ఇంటికి పంపిణీ చేసే త్రాగునీటి సరఫరాలో తలెత్తి సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించారని,ఈఈ శ్రీధర్ రావు సేవలను ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశంసించారు. అదనపు కలెక్టర్ కే సీతారామారావు మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో 34 సంవత్సరాల నుండి అంకితభావంతో వివిధ హోదాలలో పనిచేశారని, ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ ఆరోగ్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అదనపు కలెక్టర్ కే సీతారామారావు, జిల్లా అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు, జిల్లా వెటర్నరీ అధికారి డాక్టర్ జీవి రమేష్, జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్ రావు, మిషన్ భగీరథ ఈఈ సుధాకర్ సింగ్, జిల్లా క్రీడల అధికారి సీతారాం నాయక్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ లు ఈఈ శ్రీధర్ రావును ఘనంగా సన్మానించారు. వివిధ శాఖల అధికారులు, మిషన్ భగీర డిఈలు, ఎఈలు,సిబ్బంది, ఆయన కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు పండుగ ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులతో కలిసి వీక్షించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా గత మూడు రోజులుగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న రైతు పండుగ వేడుకల్లో భాగంగా శనివారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ జిల్లా నుండి రైతులను ఉద్దేశించిన ప్రసంగించిన సదరు కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం ద్వారా నాగర్ కర్నూల్ మండలంలోని తూడుకుర్తి గ్రామ రైతు వేదికలో గ్రామానికి చెందిన పలువురు రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వీక్షించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మంత్రులు అధికారుల ప్రసంగాన్ని రైతు వేదికలో రైతులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అనేక సదుపాయాలను కల్పించడంతోపాటు రైతు రుణమాఫీ, పంట నష్టపరిహారాలు, సన్న రకం వడ్లకు ప్రతి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందజేయడంతో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో జిల్లాలోని రైతంగానికి ఎంతో లబ్ధి చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లా నలుమూలల నుండి వేలాదిమంది రైతులు అధిక సంఖ్యలో నేరుగా రైతు పండుగ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లా నుండి 250 బస్సుల్లో బయలుదేరి వెళ్లి మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహించే రైతు పండుగ కార్యక్రమంలో పాల్గొని, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, లాభసాటి విధానాలు, వివిధ పంటల ఉత్పత్తిపై అవగాహన కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. గత మూడు రోజులుగా జిల్లా నుండి అనేక మంది రైతులు పాల్గొని తమ అభిప్రాయాలను, సందేహాలను శాస్త్రవేత్తలతో నివృత్తి చేసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. నేటి రైతు పండుగ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని రైతువేదికల్లో ఏర్పాటు చేసి రైతులతో కలిసి ఆయా మండలాల అధికారులు వ్యవసాయ అధికారులు పాల్గొని వీక్షించినట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట వివిధ శాఖల అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ పాయిజన్ జరగకుండా చర్యలు తీసుకోవాలి.




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ జరగకుండా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు జమాలుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు, ప్రభుత్వ పాఠశాలలో వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నాయని దీనికి నిరసనగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర పిలుపు మేరకు కల్వకుర్తిలో విద్యాసంస్థల బంద్ నిర్వహించామన్నారు, ఫుడ్ పాయిజన్ ఘటనల పై సమగ్ర విచారణ జరిపించాలన్నారు, అదేవిధంగా వంట కార్మికులకు వేతనాలు నెలల తరబడి బకాయిల ఉన్నాయని వెంటనే చెల్లించాలన్నారు, మధ్యాహ్నం భోజనం పథకం కోసం నిధులు పెంచి నాణ్యమైన భోజనం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో రావూఫ్, రహమాన్, సాయిచరణ్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757